సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 2-1-2018

మూడు రాష్ట్రాల్లోని 7 జిల్లాల్లో ఉమ్మడి ఆపరేషన్..?

అటవీప్రాంతంలో కూంబింగ్ చేపడుతున్న పోలీస్ బలగాలు

పది రోజులుగా మావోయిస్టుల అలజడితో అప్రమత్తం



కూంబింగ్‌కు వెళ్తున్న పోలీస్ బలగాలు(ఫైల్)

దండకారణ్యం జల్లెడ!

మావోయిస్టులు గత పది రోజుల్లో నాలు గుసార్లు పేల్చివేతలు, బెదిరింపులకు పాల్పడ్డారు. జిల్లా సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పోలీస్ బేస్‌క్యాంపులకు అత్యంత సమీపంలోనే ఈ చర్యలకు దిగారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ముమ్మరంగా కూంబింగ్ చేపట్టారు. తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్‌తో పాటు కేంద్ర బలగాల సంయుక్త ఆధ్వర్యంలో దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు.

సాక్షి, కొత్తగూడెం: మూడేళ్లుగా జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలు నామమాత్రంగా ఉన్నప్పటికీ సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మాత్రం కొనసాగుతున్నాయి. 2015 నుంచి జిల్లాలో అడపా దడపా పలు చర్యలకు పాల్పడిన మావోయిస్టులు రెండు నెలలుగా భద్రాద్రి జిల్లా చర్ల, దుమ్ముగూడెం, భూపాలపల్లి జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో అనేక విడతలుగా కరపత్రాలు వేశారు. వెంకటాపురం మండలంలో గత డిసెంబరు 4వ తేదీన ప్రధాన రహదారిపై మందుపాతర అమర్చారు. పోలీసులు గుర్తించి

- మిగతా 2లో.. ▶

కొత్తగూడెం గణేష్ టెంపుల్‌లో దైవదర్శనం..



8,9 లో

'హ్యాపీ' డే..

ఆధ్యాత్మికం..

ఆనంద డోలికలు..

'నూతన' సంవత్సరానికి ఘన స్వాగతం

11 లో

మినీ FOCUS

సీసీఎంబీ ఏమైంది?

విహారయాత్రలో

విషాదం

విద్యార్థి ప్రాణాలు తీసిన 11 కేవీ విద్యుత్ వైర్లు

వివరాలు 3లో

సిమ్‌లిచ్చారు.. సిగ్నల్ లేదు

ప్రభుత్వ పాఠశాలల్లో వైఫై సేవలను వీడని అంతరాయం

- నెట్‌వర్క్ సిగ్నల్స్ లేని జియో సిమ్‌లు పంపిణీ
- డిజిటల్ తరగతులకు తప్పని ఆటంకం
- ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ప్రజాధనం వృథా..!



సిగ్నల్స్ అందని గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



కొత్తగూడెం: ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతుల్లో అంతరాయాలను నిరోధించేందుకు ప్రభుత్వం జియో హాట్‌స్పాట్‌కు చెందిన రూటర్, సిమ్‌లను పంపిణీ చేసింది. జిల్లాలో తొలి విడతగా 95 ప్రభుత్వ, 8 కస్తూర్బా పాఠశాలలకు అందించింది. కానీ కొన్ని మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో జియో నెట్‌వర్క్ సేవలు అందటం లేదు. కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లి, దుమ్ముగూడెం, చర్ల తదితర మండలాల్లో అసలు జియో నెట్ వర్క్‌ను ఆ కంపెనీ ఇంకా ప్రారంభించలేదు. ములకలపల్లి, దమ్మపేట, పినపాక, టేకులపల్లి, అన్నపురెడ్డిపల్లి వంటి చోట్ల మండల కేంద్రాల్లో తప్ప ఇతర గ్రామాల్లో జియో ఊసే లేదు. ఈ క్రమంలో జియో సిమ్, హాట్‌స్పాట్‌లను పంపిణీ చేసినా

- మిగతా 2లో.. ▶

24 గంటల విద్యుత్ సరఫరాతో రైతులు ఇలా పగటి పూటే పంటలకు నీళ్లు పెట్టుకోవచ్చు



వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు : **33** వేలు

రబీలో పంటల సాగు : **1.50** లక్షల ఎకరాలు

పెరగనున్న విస్తీర్ణం : **15** వేల ఎకరాలు

కరెంట్‌కు ఢోకా లేదు

- పంటలకు 24 గంటలపాటు విద్యుత్ సరఫరా
- జిల్లాలో నాలుగు రోజుల ముందు నుంచే అమలు
- పెరగనున్న రబీ పంటల సాగు విస్తీర్ణం

బూర్గంపాడు: రైతన్నలకు కరెంట్ కష్టాలు తప్పాయి. తెలంగాణ ప్రభుత్వం పంటల సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తోంది. ఇక రాత్రిపూట పొలాలకు వెళ్లి పాములు, విషకీటకాలు, విద్యుదాఘాతాల బారిన పడాల్సిన అవసరంలేదు. జిల్లాలో వేలాదిమంది రైతులకు నిరంతర విద్యుత్ సరఫరాతో ప్రయోజనం కలగనుంది. జనవరి 1వ

- మిగతా 2లో.. ▶

భద్రాద్రి కొత్తగూడెం | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

దండకారణ్యం జల్లెడ!

▶మొదటి పేజీ తరువాయి

తొలగించడంతో భారీ పేలుడు తప్పినట్లైంది. మావోయిస్టు వారోత్సవాలు, అమరవీరుల వారోత్సవాలు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాల సమయంలోనూ కార్యకలాపాలు అంతగా లేవు. అయితే ఈ క్రమంలో పది రోజులుగా మాత్రం చర్ల, దుమ్ముగూడెం, భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలాలకు సరిహద్దుల్లో మన రాష్ట్ర సరిహద్దుకు అతి సమీపంలో రెండు రాష్ట్రాల సరిహద్దులను కలిపే రహదారుల పనులను అడ్డగించేందుకు వివిధ విధ్వంసక చర్యలకు దిగుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, బస్తర్, సుక్మా, దంతెవాడ జిల్లాలు, ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లాలో రోడ్డు పనులను అడ్డగించేందుకు దాదాపు 150 వరకు వివిధ రకాల యంత్రాలను, వాహనాలను మావోయిస్టులు తగులబెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, తెలంగాణలోని భద్రాద్రి జిల్లాకు అనుసంధానమయ్యే రహదారుల పనులను అడ్డుకుంటున్నారు. ఇప్పటికే నిర్మించిన వంతెనలను పేల్చివేశారు. వారం రోజుల కిందట ఛత్తీస్‌గఢ్‌లోని కుంట వద్ద తెలంగాణకు చెందిన ఆర్టీసీ బస్సును పేల్చివేసేందుకు యత్నించారు. దీంతో ఆయా జిల్లాల పరిధిలో కేంద్ర బలగాలతో పాటు, మూడు రాష్ట్రాల బలగాలు సైలెంట్‌గా కూంబింగ్ చేసేందుకు రంగంలోకి దిగాయి. కేంద్ర ప్రభుత్వ సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఎస్‌టీఎఫ్(స్పెషల్ టాస్క్ ఫోర్స్), డీఆర్‌జీ(డిస్ట్రిక్ట్ రిజర్వు గార్డ్స్), తెలంగాణకు చెందిన యాంటీ నక్సల్ స్క్వాడ్, గ్రేహౌండ్స్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గ్రేహౌండ్స్, ఏపీఎస్పీ బలగాలు ఈ ఆపరేషన్‌లోకి దిగినట్లు సమాచారం. సరిహద్దుల వారీగా సమన్వయం చేసుకుంటూ ముందుకెళుతున్నారు. ఆయా మూడు రాష్ట్రాల బలగాలు, కేంద్ర బలగాలు క్లాష్ కాకుండా ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చిపుచ్చుకుంటున్నారు. కాగా గత నెల 25వ తేదీన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న, ఆయన భార్య రజిత లొంగిపోవడంతో పాటు ప్రస్తుత మావోయిస్టు చర్యల నేపథ్యంలో సరిహద్దుల్లో కనిపించని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గత 26న తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డి సైతం జిల్లాలో ఆకస్మికంగా పర్యటించి వెళ్లడం గమనార్హం.

జిల్లాలో మావోయిస్టు చర్యలు..

- మావోయిస్టులు ప్రతి ఏడాది జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహించే అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు, అదేవిధంగా సెప్టెంబరు 21 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు, డిసెంబరు 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే మావోయిస్టు పార్టీ అనుబంధ పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) వారోత్సవాల సందర్భంగా ఈ మండలాల్లో పోస్టర్లు వెలిశాయి. ఇందులో భాగంగా గత డిసెంబరు 4వ తేదీన వెంకటాపురం మండలంలో ప్రధాన రహదారిపై మావోయిస్టులు మందుపాతర అమర్చారు. 17వ పీఎల్‌జీఏ వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ల కింద మందుపాతర అమర్చారు. దీనిని గుర్తించిన పోలీసులు వెలికితీసి నిర్వీర్యం చేశారు.
- 2015, మే 25న అప్పటి ఉమ్మడి జిల్లాలో ఉన్న (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) వెంకటాపురం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కుర్సం బాలకృష్ణను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేశారు.
- 2015, అక్టోబరు 14న తిప్పాపురం గ్రామానికి చెందిన మిడియం బాలకృష్ణను హత్య చేశారు. అదేవిధంగా 2017లో జిల్లాలోని దుమ్ముగూడెం మండలం మారాయిగూడేనికి చెందిన ఇద్దరిని అపహరించిన మావోయిస్టులు పది రోజుల తరువాత విడిచిపెట్టారు.


రెండ్రోజుల క్రితం మావోయిస్టులు తగులబెట్టిన ట్రాక్టర్ (ఫైల్)

జిల్లా సరిహద్దు అవతల ఛత్తీస్‌గఢ్‌లో..

గత డిసెంబరు 22న కాచారం వద్ద కాచారం, గాజులగుట్ట సీఆర్‌పీఎఫ్ బేస్‌క్యాంపులకు సరుకులు తీసుకెళ్లే వాహనాలతో పాటు రోడ్డు పనులకు సంబంధించిన 30వాహనాలను మావోయిస్టులు దగ్ధం చేశారు. 27న ధర్మపేట లోలెవల్ బ్రిడ్జిని పేల్చారు. 28న రోడ్డు పనులు చేయొద్దని కూలీలను హెచ్చరించారు. 30న దంతెవాడ జిల్లా తోయిలంక వద్ద రోడ్డు పనులు చేస్తున్న జేసీబీ, రోడ్డు రోలర్, పొక్లెయిన్‌ర్, 2 ట్యాంకర్లు, 2 ట్రాక్టర్లు తగులబెట్టారు. ఈ ఘటనలో రూ.80లక్షల ఆస్తి నష్టం జరిగింది.

కరెంట్‌కు ఢోకా లేదు

▶మొదటి పేజీ తరువాయి

తేదీ(సోమవారం) నుంచి ఈ పథకాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేస్తోంది. జిల్లాలో విద్యుత్‌శాఖ అధికారులు డిసెంబర్ 28 నుంచే అమలుచేస్తున్నారు. ఈ నాలుగు రోజుల్లో జిల్లావ్యాప్తంగా ఎక్కడా సాంకేతిక ఇబ్బందులు, లోటుపాట్లు తలెత్తలేదు. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాపై ధీమాగా ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 33 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటి కింద సుమారు 1.50 లక్షల ఎకరాల్లో రబీపంటలు సాగుచేస్తున్నారు. నాలుగు రోజులుగా జిల్లాలో 24గంటల విద్యుత్ సరఫరా సక్రమంగా అమలుకావటంతో రైతులు సాగు విస్తీర్ణం పెంచే అవకాశం ఉంది. గతంలోని విద్యుత్ వినియోగం కన్నా 24గంటల సరఫరాతో కేవలం 10శాతం మేరకే విద్యుత్ లోడ్ పెరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. దీంతో జిల్లాలో నిరంతర విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఢోకా ఉండదంటున్నారు.

ముందస్తు చర్యలతో సఫలం

విద్యుత్‌శాఖ అధికారులు ముందస్తు చర్యలతో జిల్లాలో 24గంటల విద్యుత్ సరఫరా సఫలమైంది. ఇందుకోసం 12 విద్యుత్ ఫీడర్లపై 300కేవీ, 600 కేవీ కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా విద్యుత్ లోవోల్టేజీ సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నారు. దుమ్ముగూడెం, ఆలుబాక విద్యుత్ సబ్‌స్టేషన్లలో కెపాసిటర్ యూనిట్లను ఏర్పాటు చేశారు. సుదూరమైన వెంకటాపురం ఫీడర్‌కు 2 ప్రత్యేక బూస్టర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను మెరుగుపరిచారు. దుమ్ముగూడెం మండలం లచ్చగూడెంలో శరవేగంగా విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 24గంటల విద్యుత్ సరఫరాను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాలో ఏ మారుమూల ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులూ రాలేదు.

ముమ్మరంగా రబీసాగు

నిరంతర విద్యుత్ సరఫరాతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లా వ్యాప్తంగా గతఏడాది కంటే సుమారు 15వేల ఎకరాల్లో పంటలసాగు అధికమయ్యే పరిస్థితులున్నాయి. నిరంతరం విద్యుత్ సరఫరాతో రైతులు స్వచ్ఛందంగానే విద్యుత్ మోటార్లను బంద్ చేసుకుంటున్నారు. ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుపై కూడా ప్రభుత్వం ఒకింత వెనక్కి తగ్గింది.

మెరుగైన నిరంతర విద్యుత్ సరఫరా

జిల్లాలో రైతులకు మెరుగైన నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకున్నాం. విద్యుత్ ఫీడర్లపై కెపాసిటర్లు, బూస్టర్లను ఏర్పాటు చేశాం. చివరి ప్రాంతాలకు కూడా మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నాం. రైతులు కూడా వారి విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకుంటే మెరుగైన ఫలితముంటుంది. – సురేందర్, ఎస్‌ఈ, విద్యుత్‌శాఖ

సిమ్‌లిచ్చారు.. సిగ్నల్ లేదు

▶మొదటి పేజీ తరువాయి

ఉపయోగంలేకుండా పోయింది. జియో సిగ్నల్స్ లేని చోట ఇతర నెట్‌వర్క్ సిమ్‌లను ఉపయోగించే అవకాశం లేకపోవడంతో ఇవి వృథాగా మారనున్నాయి. ప్రజాధనమూ ఖర్చయిపోయింది.

సమయమూ వృథా..

జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే డిజిటల్ తరగతులు నడుస్తున్నాయి. ఇంటర్‌నెట్ సిగ్నల్స్ సరిగ్గా అందకపోవడంతో డిజిటల్ పాఠాల్లో అంతరాయం కలుగుతోంది. పాఠశాలల సమాచారం కూడా ఆన్‌లైన్‌లోనే ఎంఈవో, డీఈఓ కార్యాలయాలకు అందజేస్తున్నారు. పాఠశాలల్లో ఇంటర్‌నెట్ సేవలు అందకపోవడంతో సమాచారం పంపేందుకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు మండల కేంద్రాలకు రావాల్సి వస్తోంది. దీంతో విలువైన బోధన సమయం వృథా అవుతోంది. ఈ సమస్యలను అధిగమించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం రిలయన్స్ నెట్‌వర్క్‌కు చెందిన జియో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని వైఫై హాట్‌స్పాట్ రూటర్‌ను, జియో నానో సిమ్‌లను జిల్లా కేంద్రాలకు పంపిణీ చేసింది. పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్, ల్యాప్‌ట్యాప్‌లకు అనుసంధానం చేసి ఇంటర్‌నెట్ వినియోగించుకోవచ్చని ఆదేశాలను జారీ చేసింది. కానీ సిగ్నల్స్ లేనికారణంగా మళ్లీ అదే సమస్య ఏర్పడింది.

సిగ్నల్స్ ఉంటే ఉపయోగమే..

పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. మిగిలిన కొద్దిరోజులు విద్యార్థులకు చాలా అమూల్యమైనవి. మోడల్ టెస్టుల అనంతరం వెనుకబడిన సబ్జెక్టులలో పునశ్చరణ, ముఖ్యమైన పాయింట్లు, బిట్లు, ఇతర సబ్జెక్టు వివరాలను బోధించేందుకు డిజిటల్ తరగతులు చాలా ఉపయోగపడతాయి. సైన్స్, మ్యాథ్స్ ఇతర సబ్జెక్టులను ప్రాక్టికల్‌గా, యానిమేషన్ చిత్రాల ద్వారా సులభరీతిలో బోధించేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందచేసిన వైఫై సేవలు కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఉపయోగపడుతుండగా, మరికొన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపయోగపపడం లేదు. జిల్లాలో వైఫై సేవలు పాక్షికంగానే మిగిలిపోనున్నాయి.

వైఫై సామగ్రిఅందచేసిన పాఠశాలలు ఇవే:

కరకగూడెం	– 02
కొత్తగూడెం	–06
పినపాక	–04
లక్ష్మీదేవిపల్లి	–04
చర్ల	–04
పాల్వంచ	–10
దుమ్ముగూడెం	–03
బూర్గంపాడు	–07
అశ్వాపురం	–04
భద్రాచలం	–03
మణుగూరు	–02
ములకలపల్లి	–03
గుండాల	–01
దమ్మపేట	–07
ఆళ్లపల్లి	–01
అశ్వారావుపేట	–06
ఇల్లెందు	–06
టేకులపల్లి	–06
జూలూరుపాడు	–04
చండ్రుగొండ	–03
అన్నపురెడ్డిపల్లి	–02
చుంచుపల్లి	–04
సుజాతనగర్	–03

పాల్వంచ, పినపాక, టేకులపల్లి, చండ్రుగొండ, చర్ల, దుమ్ముగూడెం, జూలూరుపాడు, ములకలపల్లిలో గల కస్తూర్బా పాఠశాలలకూ వైఫై సామగ్రి అందించారు.

ప్రత్యామ్నాయం ఆలోచించాలి



జియో నెట్‌వర్క్,సిగ్నల్స్ లేని పాఠశాలల్లో ఇతర నెట్‌వర్క్, సిమ్‌లు వినియోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆ నెట్‌వర్క్‌కు సంబంధించిన సామగ్రిను పంపిణీ చేసి విద్యార్థులకు సమన్యాయం చేయాలి. నిధులు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

–ఎం రామాచారి,
టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తాం



ఈ సమస్యపై నివేదికను ఉన్నతాధికారులకు అందచేస్తాం. వారి ఆదేశాల మేరకు నడుచుకుంటాం. సిగ్నల్స్ లేని పాఠశాలల హాట్‌స్పాట్, సిమ్‌లను తెప్పించి ఇతర పాఠశాలల విద్యార్థులకు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

–డి వాసంతి, డీఈఓ

ఆనందం.. కేరింతలతో ఉత్సాహంగా సాగుతున్న వారి విహారయాత్ర చివరి నిమిషంలో విషాదాంతంగా మారింది. మరికొద్ది గంటల్లో తమ యాత్ర ముగుస్తుందని భావించిన వారికి తోటి విద్యార్థి మృతితో కన్నీరుమున్నీర య్యారు. విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థుల బృందంలోని ఓ విద్యార్థి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందగా, మరొక విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లిలో సోమవారం చోటు చేసుకుంది.

విహారయాత్రలో విషాదం..

- ప్రాణాలు తీసిన 11 కేవీ విద్యుత్ వైర్లు
- ఓ విద్యార్థి దుర్మరణం
- మరొకరి పరిస్థితి విషమం

అశ్వారావుపేటరూరల్: కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలానికి చెందిన శ్రీ రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు, ఒకేషనల్ కాలేజీకి చెందిన విద్యార్థుల బృందం విహారయాత్రలో భాగంగా ఆలయాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తూ సంతోషంగా గడుపుతున్నారు. బాన్సువాడ నుంచి ఈ నెల 29న 70 మంది బృందం విద్యార్థులతో పాటు, కళాశాల సిబ్బంది కలిసి ఒక ట్రావెల్ బస్, మరొక తుపాన్ వాహనంలో విజయవాడ, అన్నవరం, విశాఖపట్నం పర్యటించారు. చివరిలో భద్రాచలం రామాలయా నికి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. మండలంలోని ఊట్లపల్లి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద స్నానాలు చేసి కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు సోమవారం ఉదయం ఆగారు. వాహనంలో ఉన్నవారంతా కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా ఇద్దరు విద్యార్థులు మాత్రం తుపాన్ వాహనంపై ఉన్న బ్యాగ్‌లు తీసేందుకు ఎక్కారు. తక్కువ ఎత్తులోనే ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు తల భాగంలో తాకడంతో యువకులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. విద్యుత్ షాక్‌కు గురైన వారిలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మం డ లం వాజీద్‌నగర్‌కు చెందిన మొడె సం దీప్(17)ను అశ్వారావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగానే పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఇదే గ్రామానికి చెందిన మరో విద్యార్థి గండా సతీష్‌కు తీవ్ర గాయాలై అపస్మారకస్థితిలో ఉండగా మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించి అక్కడి నుంచి హైదారాబాద్‌కు తరలించారు. సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ బాబురావు వివరాలు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు.



ఆస్పత్రి వద్ద రోదిస్తున్న స్నేహితుడు (కింద కూర్చున్న విద్యార్థి), తోటి విద్యార్థులు, (ఇన్‌సెట్) ప్రమాదానికి కారణమైన 11 కేవీ విద్యుత్ వైర్లు



సందీప్ మృతదేహం (ఇన్‌సెట్) సందీప్(ఫైల్)





పరిస్థితి విషమంగా ఉన్న గంగా సతీష్

చివరి నిమిషంలోనే యాత్రకు వచ్చి..

కొంతమంది విద్యార్థులను విహార యాత్రకు వెళ్లొద్దని తల్లిదండ్రులు వారించినట్లు తెలిసింది. తల్లిదండ్రులు వారించిన వారిలో మృతుడు సందీప్‌తో పాటు, తీవ్రంగా గాయపడిన సతీష్ ఉన్నట్లు సమాచారం.

అమ్మా–నాన్నలకు ఎలా చెప్పాలిరా?

ఈ బృందంలోని సందీప్, సతీష్‌తోపాటు మరో విద్యార్థి సాయి చిన్నప్పటి నుంచి స్నేహితులు. వీరంతా ఒకే బెంచీలో కుర్చుంటారు. ఎక్కడికి వెళ్లినా ముగ్గురు కలిసి వెళ్లడంతోపాటు, కలిసే భోజనం చేస్తారు. ఎంతో స్నేహంగా ఉండే వీరిలో సందీప్ మృతి చెందగా, సతీష్ పరిస్థితి విషమంగా ఉండటంతో తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒకే ఊరు, చిన్ననాటి స్నేహితుడైన సాయి ఆస్పత్రి వద్ద కుప్పకూలిపోయి రోదించాడు. ఎక్కడో పుట్టి ఇక్కడ చనిపోయావేంటిరా...అమ్మ–నాన్నలకు ఎలా చెప్పాలిరా అంటూ..రోదిస్తున్న తీరు స్థానికులను కలిచివేసింది.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

పర్ణశాల: మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు ఇలా వున్నాయి. హైదారాబాద్ బీహెచ్‌సీఎల్‌కు చెందిన రెండు కుటుంబాల వారు శ్రీశైలం, విష్ణు, ప్రియాంక, ప్రవీణ, 8 నెలల పాపతో ఏపీ10ఏడీ 424 నంబర్ మారుతీ ఆల్టో కారులో ఆదివారం భద్రాచలం వచ్చి రామయ్యను దర్శించుకున్నారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున పర్ణశాల రామాలయానికి బయలుదేరారు. లక్ష్మీనగరం శివారులో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న తాటి చెట్టును ఢీకొట్టడంతో కారులో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు గమనించి 108కు సమచారం ఇవ్వడంతో క్షతగ్రాతులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రవీణ తలకు తీవ్ర గాయమై పరిస్థితి విషమంగా ఉనట్లు సమాచారం.

యువకుడి ఆత్మహత్యాయత్నం

పర్ణశాల: మండలంలోని పెద్దబండిరేవుకు చెందిన పూనెం నర్సింహారావు కుటుంబ కలహాలతో సోమవారం పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108లో ములకపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లారీ ఢీ కొని వ్యక్తి మృతి

పెనుబల్లి: లారీ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం కిష్టారం వై జంక్షన్ వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి పంచాయతీలోని గొల్లగూడేనికి చెందిన ఉల్లిబోయిన సత్యనారాయణ (27) ద్విచక్రవాహనంపై తన సోదరుడు పిల్లలను నూతన సంవత్సర వేడుకలకు తీసుకురావడానికి సత్తుపల్లి వెళ్లాడు. గొల్లగూడేనికి ద్విచక్రవాహనంపై వస్తుండగా కిష్టారం వై జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీ కొని సత్యనారాయణకు తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రుడిని స్థానికులు సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మరి కొన్ని గంటల్లో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోనున్న సమయంలో సత్యనారాయణ తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో గ్రామంలో విషాద చాయలు అలు ముకున్నాయి.



సత్యనారాయణ (ఫైల్)

కారును ఢీ కొన్న లారీ..

నలుగురికి తీవ్ర గాయాలు

కూసుమంచి: ఖమ్మం నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న ట్యాంకర్ పాలేరు చెక్‌పోస్టు వద్ద ఢీకొన్న ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిమ్మక్కపేటకు చెందిన నూకల ప్రవీణ్ (19), తుంగతుర్తికి చెందిన ఎల్లయ్య (45), ముదిగొండకు చెందిన దూదిపాళ్ల అంజయ్య (60), ఖమ్మానికి చెందిన ఎండీ ఆరిఫ్ (26) హైదరాబాద్ వెళుతున్న ఓ కారులో వివిధ స్టేజీల వద్ద వీరు ఎక్కారు. కారు పాలేరులోని చెక్‌పోస్టు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్యాంకర్ లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు ధ్వంసం కాగా ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో పాటు ప్యాసింజర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ రఘు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని పోలీస్ జీపులో ఆసుపత్రికి తరలిస్తుండగా ఈ లోగా 108 వాహనం రావటంతో వారిని అందులో ఎక్కించి ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించారు. లారీని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో వ్యక్తి (61) మృతి చెందాడు. తాగునీటి నల్లా వద్ద పడి ఉన్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం గదికి తరలించారు. మృతదేహానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

రేమిడిచర్లలో రైలు ఢీకొని వ్యక్తి ..

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల గ్రామ సమీపంలో కృష్ణా జిల్లా వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన వేలాపి వెంకట్రావు (52) సోమవారం రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ తుమ్మల బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం... వేలాపి వెంకట్రావు పొలం పనికి వెళ్లే నిమిత్తం రైలు పట్టాలు దాటుతుండగా ఖమ్మం వైపు వెళ్లే అప్‌లైన్‌లో ఓ రైలు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడక్కడే మృతి చెందాడు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు హెడ్‌కానిస్టేబుల్ బాలస్వామి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ ...

టేకులపల్లి: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ భూక్య కృష్ణనాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాతతడికలపూడి గ్రామానికి చెందిన ఈసం దస్నాదేవి(25)కి పాల్వంచ మండలం బంగారుజాలకు చెందిన హరీశ్‌తో 2017 మార్చిలో వివాహం అయింది. కొంత కాలంగా భార్యా, భర్తల మధ్యగొడవలు జరుగుతున్నాయి. అదనపు కట్నం కోసం వేధింపులు పెరిగాయి. భర్త వేధింపులు తట్టుకోలేక ఇరవై రోజుల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లింది. మనస్తాపానికి గురై డిసెంబర్ 26న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి సోదరుడు వీరభద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

31.8°/13.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :


గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో శనివారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,050	1,050
పెసలు	3,500	2,600
కందులు	4,150	3,900
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	2,005	2,005
ఏ/సీ మిర్చి	9,000	7,400
ఎండుమిర్చి	8,700	7,400
పత్తి	5,200	4,000

–ఖమ్మం,వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	167	197

పాడి-పంట

వరినాటు జాగ్రత్తలు

వైరా మండల వ్యవసాయశాఖాధికారి పవన్‌కుమార్ సూచనలు



ఎస్.పవన్‌కుమార్, మండల వ్యవసాయ శాఖాధికారి, వైరా

వైరా: ప్రస్తుతం యాసంగి (రబీ)సీజన్‌కు సంబంధించి వరి పంట నాట్లు వేసే పనులు ముమ్మరంగా సాగుతన్నాయి. ఈ క్రమంలో నారు పోయడం, నాట్లు వేయడం దగ్గరనుంచే జాగ్రత్తలు తీసుకుంటే..సాగు బాగుంటుంది. దిగుబడి మంచిగా వస్తుంది. వరినాట్ల సమయంలో మొక్కలు దగ్గరదగ్గర నాటితే తెగుళ్ల వ్యాప్తించెంది పంటకు ఇబ్బందికరంగా మారతాయి. వరినాట్లు వేసేప్పుడు కాలిబాటలు వదిలితే కలిగే ఉపయోగాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైరా మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్. పవన్‌కుమార్ ఇలా వివరించారు.

అధిక మొక్కలు నాటొద్దు..

వరి నాటు సమయంలో..ఎక్కువ మొక్కలు నాటితే దిగుబడి పెరుగుతుందని రైతులు భావిస్తుంటారు. కానీ..ఇది సరి కాదు. సాగులో మొక్కల సాంద్రత కీలకమైంది. మొక్కలు దగ్గరగా నాటడం వల్ల అంతర వాతావరణం అనుకూలించదు. దీంతో గాలిలో తేమ చీడపీడలకు అనుకూలంగా మారుతుంది. మొక్కలు విస్తరించి ఆకులు పొడవు పెరిగిన కొద్దీ చీడపీడల ఉధృతి అధికమవుతుంది.

కాలిబాటతో లాభాలు..

వరిలో తెగుళ్ల బెడదను తగ్గించడానికి పొలంలో కాలిబాటలు, పాయలు తీయడం, దారులు చేయడం మంచిది. ఈ కాలిబాటల వల్ల 40 రోజులు వరకు అంతగా ఉపయోగం ఉండదు. అప్పటి వరకు మొక్కలు వృద్ధి చెందవు. ఈ సమయంలో కాలిబాటలో పచ్చిరొట్ట ఎరువులు పెంచి 35 రోజుల వయసులో అంటే పూతదశలో అదే కాలిబాటలో తొక్కొచ్చు. దీంతో మొక్కకు ఎరువును సైతం అందిచొచ్చు. కాలిబాట వల్ల సాగు నీటివాడకం, మొక్క సామర్థ్యం పెరుగుతుంది. లేకపోతే అధికంగా పెట్టిన నీరు మొక్కల మధ్య ఉంటే సూక్ష్మస్థాయి వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తుంది. దీనికి తోడు వరి పంటకు నీటిని అధికంగా ఉపయోగిస్తారు. కాలిబాటల వల్ల ఎంతో ఉపయోగం కలుగుతుంది.

సమగ్ర సస్యరక్షణకు అనుకూలం..

కాలిబాటలు సమగ్ర సస్యరక్షణలో ఒక భాగంగా నిలుస్తాయి. ఎరువులను కాలిబాటల వెంట వేస్తే పొలం అంతా సమానంగా పడుతుంది. పంటలకు వేసిన సేంద్రియ ఎరువు త్వరగా చివకాలంటే తగిన గాలి, వెలుతురు, సూక్ష్మ జీవులు అవసరం. కాలిబాటలతో మొక్కలకు ఎక్కువ గాలి, సూర్యరశ్మి, తగిన ఉష్ణోగ్రత లభిస్తుంది. అధక తేమ శాతం నియంత్రించబడుతుంది.

కల్తీ మొక్కలను తొలగించొచ్చు..

వరిలో వేరే రకాల దుబ్బులను ఏరివేసి పంటనాణ్యతను పెంచొచ్చు. తేలికైన కలుపును నిర్మూలించవచ్చు. సమర్థవంతంగా ఎలుకలను నివారించవచ్చు. కాలిబాటల వల్ల ఎలుకల బొరియలు గుర్తించి తగు నివారణ చర్యలు చేపట్టడం సులభం. వరికోత సమయంలో కిందపడిన చేనును నిలబెడ్డటం, జడలు చుట్టడం లాంటివి కాలిబాటతో సులువుగా చేయవచ్చు.



వరిమడిలో కాలిబాటలు

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు





ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్

ఎమ్మెల్యే జలగంకు పలువురి శుభాకాంక్షలు

కొత్తగూడెం: కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు పలువురు అధికారులు, పార్టీ నాయకులు, వివిధ యూనియన్ల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలను అందచేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డివిజన్ వ్యవసాయ అధికారిణి కరుణశ్రీ, పట్టణ ప్రముఖులు డా. రవిబాబునాయక్, రమేష్, కొట్టి వెంకటేశ్వర్లు, తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే సైదులు, డీపీఆర్‌ఓ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, జిల్లా రవాణాధికారి(ఎఫ్ఏసీ) బి కృష్ణారెడ్డి, ఇతర పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు. పీఈఆర్‌టీయూ క్యాలెండర్లను ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు, కార్యదర్శి బి.రవి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సొసైటీ సిబ్బంది

జూలూరుపాడు: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం స్థానిక సహకార బ్యాంకు బ్రాంచీలో సొసైటీ చైర్మన్ పోలుదాసు గోపాలకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పి.మంగయ్య, సొసైటీ సీఈఓ జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



సింగరేణి: కేక్ తినిపించుకుంటున్న డైరెక్టర్లు, అధికారులు



పాల్వంచ: కేక్ కట్ చేస్తున్న టీఎస్ జెన్‌కో డైరెక్టర్ రాధాకృష్ణ

‘కొత్త’ సంబరం

నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కొత్తగూడెం, పాల్వంచ, జూలూరుపాడులోని ప్రజలు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మహిళలు, యువతులు అందమైన ముగ్గులతో వాకిళ్లను తీర్చిదిద్దారు. కొత్త ఏడాది సందర్భంగా ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

సింగరేణి(కొత్తగూడెం): జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీఎం కె.వి. రమణమూర్తి, అన్ని విభాగాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

- సెక్యూరిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆఫీసర్ శ్రీనివాస్, కె.మనీష్ విక్టర్, సుందర్‌రాజ్, ఎండీ గౌస్, కృష్ణ, నర్సింగం, డి.రాజేష్, లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.
- పీవీకే–5బీ గనిలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ వెంగళ శ్రీనాథ్, సీనియర్ మైనింగ్ సర్దార్ సంగం చందర్, గని ఏజెంట్ భైద్య, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్ రావు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సింగరేణి ప్రధాన కార్యాలయంలో..

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ పీపీ భాస్కర్ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ చంద్రశేఖర్, డైరెక్టర్ ఈఅండ్ఎం సలాకుల శంకర్ కేక్ కట్ చేశారు. జీఎంలు ఆనందరావు, బసవయ్య, ఎస్టేటు డైరెక్టర్ (పా) మురళీసాగర్‌కుమార్, సీఎంఓఏఐ నాయకులు రాజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆనాథ బాలల ఆశ్రమంలో..

పాల్వంచరూరల్: మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలోని ఆనాథ బాలల ఆశ్రమంలో మేరిసంఘం ఆధ్వర్యంలో కేకును కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షుడు కీర్తిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి మాడిశెట్టిరాజ మనోహర్, సభ్యులు ఓదెల రాంజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సుజాతనగర్‌లో..

సుజాతనగర్: స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి పోటు వినోద్ కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. మండలంలోని చర్చీల్లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పాల్వంచలో..

పాల్వంచ: స్థానిక పాత పాల్వంచలోని వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో జరిగిన వేడుకల్లో సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, మహిపతి రామలింగం, వనమా రాఘవేందర్ రావు, ఎస్‌వీఆర్‌కె.ఆచార్యులు, బొందెల శ్రీనివాస్, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, గందమల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

- తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మంజూరు పాల్గొన్నారు. కొత్తగూడెంలో ఎమ్మెల్యే జలగంనుకలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పట్టణ, మంతపురి రాజుగౌడ్ పాల్గొన్నారు.
- సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, మేనేజర్ స్వప్న, సూపర్ వైజర్ జ్ఞానేందర్, ఉపాధ్యక్షులు వంకాయలపాటి మురళి పాల్గొన్నారు.
- ఎడవల్లి కృష్ణ స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఉండేటి ఏసుపాదం, సుందర్‌రావు, అక్కినేని శ్రీనివాసరావు, నవతన్, రాసిక్ పాల్గొన్నారు.
- టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాపా కృష్ణమోహన్, కత్తి శ్రీనివాసరావు, రత్నాకర్ పాల్గొన్నారు.
- కేటీపీఎస్ కేటీపీఎస్ 7వ దశలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూయర్ వేడుకల్లో జెన్‌కో డైరెక్టర్ రాధ కృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సీఈలు జె.సమ్మయ్య, టీఎస్ఎన్ మూర్తి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎ.వజీర్, నాయకులు పి.రాము, ఎ.శంకర్ మణి, పుట్టా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచరూరల్: అనాథ బాలల ఆశ్రమంలో..



సుజాతనగర్: కేక్ కట్ చేస్తున్న వైద్యాధికారి వినోద్



జూలూరుపాడు: వెంగన్నపాలెంలో..



పాల్వంచ: వనమా రాఘవకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



పాల్వంచ: ఆరోగ్య మాత చర్చిలో ప్రార్థనలు..

విజయాలతో కొత్త ఏడాదిలోకి..

మంత్రికి పలువురి న్యూ ఇయర్ శుభాకాంక్షలు



మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దమ్మపేట: గడిచిన ఏడాది సాధించిన ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని విజయాలతో కొత్త ఏడాదిని ప్రారంభిద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గండుగులపల్లిలో తన నివాసంలో తుమ్మలను సోమవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఈ కొత్త ఏడాది వేదిక కావాలని ఆకాక్షించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధిలో రెండు జిల్లాలను ఆదర్శంగా నిలపాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, దిశ కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, చలసాని సాంబశివరావు, గాదే సత్యనారాయణ, నున్నా రత్నారావు, చల్లగుళ్ల నరసింహారావు, కాసాని నాగప్రసాద్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నిరంతర విద్యుత్ దుర్వినియోగం కావొద్దు

రైతుల వ్యవసాయ అవసరాలకు ప్రభుత్వం కొత్త సంవత్సరంలో కానుకగా ఇసున్న నిరంతర విద్యుత్ సరఫరాను దుర్వినియోగం చేయకుండా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల రైతులకు సూచించారు. సోమవారం తనను కలిసిన రైతులతో ఆయన మాట్లాడారు. రైతులు ప్రస్తుతం వ్యవసాయ మోటర్లకు అమర్చిన ఆటోమేటిక్ స్టార్టర్లను వెంటనే తొలగించాలని సూచించారు.

రామయ్యకు ఘనంగా రాపత్తు సేవ



స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకులు

భద్రాచలం: రామయ్యకు రాపత్తు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం బ్రిడ్జి సెంటర్‌లో గల ఆంజనేయ స్వామి వారి ఆలయంలో రామయ్యకు రాపత్తు ఉత్సవాన్ని జరిపించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి ని ప్రత్యేక పల్లకీపై ఊరేగింపుగా వనవిహార మండపానికి తీసుకెళ్లారు. అక్కడ స్వామి వారిని ఆశీనులను చేసి పుణ్యాహవచనం, మంగళాశాసనం పూజలు గావించారు. స్వామివారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

గుడుంబా రవాణా చేస్తున్న ముగ్గురిపై కేసు



పోలీసులు అరెస్ట్ చేసిన చంద్ర ప్రసాద్, సాయికుమార్

సుజాతనగర్: గుడుంబా రవాణా చేస్తున్న ముగ్గురిపై కొత్తగూడెం ఎక్సైజ్ పోలీసులు సోమవారం కేసునమోదు చేశారు. ఎక్సైజ్ ఎస్సై ముబషీర్ అహ్మద్ తెలిపిన వివరాలిలా ఉన్నా యి. పశ్చిమ గోదావరి జిల్లా గుండువారిగూడేనికి చెందిన లావుడ్యా చంద్రప్రసాద్ అనే వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన మాలోతు లక్ష్మీపతి అనే వ్యక్తికి చెందిన కిరాణాషాపులో బెల్లం, పటిక కొనుగోలు చేసి సారాతయారీ చేస్తుంటా డు. తయారు చేసిన సారాను బాటిళ్లలో నింపి జూలూరుపాడు మండలం మాచినేనిపేట గ్రామానికి చెందిన లకావత్ సాయికుమార్ అనే వ్యక్తికి విక్రయిస్తాడు. సారా విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సుజాతనగర్‌లో బస్సు దిగిన చంద్ర ప్రసాద్‌ను తనిఖీ చేయగా అతని వద్ద 20 లీటర్ల సారాను గుర్తించారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి చంద్ర ప్రసాద్, సాయికుమార్‌ను అరెస్ట్ చేశారు.

రామయ్యకు ముత్తంగి సేవ



పాల్గొన్న భక్తులు



స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారికి సోమవారం ముత్తంగి సేవ వైభవోపేతంగా జరిపించారు. గర్భగుడిలోని మూలవరులకు ముత్తంగి అలంకరణ చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. అదేవిధంగా స్వామి వారికి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనం నిర్వహించారు. భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం జరిపించారు. గర్భగుడిలో స్వామి వారికి తెల్లవారుఝామున సుప్రభాత సేవ సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన పూజలు చేశారు. అనంతరం గోదావరి నది నుంచి అర్చకులు, ఆస్థాన విద్యాంసుల మంగళవాయిద్యాల నడుమ తీసుకొచ్చిన పుణ్య జలాలతో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీసీతారామచంద్ర స్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకీపై మేళతాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులు చేసిన స్వామి వారికి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణ గావించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. వేడుకలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం

వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆరోపణ



కొత్తగూడెంలో ఉద్యోగాల సాధన సమితి ప్రదర్శన

సూపర్‌బజార్(కొత్తగూడెం): మూడున్నరేళ్లు దాటినా ప్రభుత్వశాఖల్లో ఉద్యోగాలు భర్తీచేయకుండా టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతోందని వామపక్ష విద్యార్థి, యు వజన సంఘాల నాయకులు ఆరోపించారు. ఉద్యోగాల సాధనసమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సుయాత్ర సోమవా రం కొత్తగూడేనికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్, సీవైఎల్, డీవైఎఫ్ఐ, ఎస్‌ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐడీవైఓ, టీవీవీ ఏఐఎఫ్‌డీఎఫ్ నాయకులకు పట్టణ సరిహద్దులో శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ప్రధాన సెంటర్ల మీదు గా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పో స్టాఫీస సెంటర్లో ఏర్పాటు చేసిన బహి రంగ సభ లో నాయకులు మాట్లాడారు. ఎన్నికల సమ యంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. నీళ్లు,నిధులు, నియామకాలంటూ సాగి న ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో యువ కులు, విద్యార్థులు అగ్రభాగాన నిలబడి పోరాడారన్నారు. వారికి ప్రత్యేక రాష్ట్రంలో తీవ్ర అన్యా యం జరిగిందన్నారు. టీజేఏసీ జిల్లా కన్వీనర్ మల్లెల రామనాథం, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు చార్వాక యాత్రకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్, పీవైఎల్ రాష్ట్రసహాయకార్యదర్శి పుల్లయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా రమేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాము, ఏఐడీవైఓ రాష్ట్ర కార్యదర్శి భరత్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి భరత్, ఏఐఎఫ్‌డీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిసుధాకర్, ఉప్పుశెట్టి రాహుల్, లిక్కి బాలరాజు, పృథ్వీ, మారపాక రమేష్, జలాల్, ఆర్‌ఎస్‌సీ బోస్, బాలకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

పట్టుదలే ఆయుధం

- దూర విద్యతో 'గురుకుల' ఉద్యోగం సాధించిన కవిత
- పీజీటీలో జోన్ 7వ ర్యాంకు, టీజీటీ ఇంటర్వ్యూకు ఎంపిక


భర్త, కుమారుడితో పగడాల కవిత

కొత్తగూడెం: కృషి, పట్టుదల ఉంటే వయస్సు, వివాహం, పిల్లలు ఇతరత్రా విజయానికి ఆటంకాలు కావని జిల్లాకు చెందిన ఓ మహిళ నిరూ పించింది. కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పగడాలకవిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. పదోతరగతి తర్వాత దూరవిద్యలోనే ఉన్నత విద్యను ఆమె అభ్యసించారు. ఇటీవల గురుకుల నోటిఫికేషన్‌లో పీజీటీ విభాగంలో జోనల్ స్థాయిలో మహిళల ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంకు, జనరల్ కేటగిరీలో 9వ ర్యాంకు సాధించి ఉద్యోగ బెర్తును ఖరారు చేసుకున్నారు. అంతేకాకుండా టీజీటీ విభాగంలోనూ 1:2 ఇంటర్వ్యూకు అర్హతను సాధించారు.

దూర విద్యతో ఉన్నత విద్య...

జిల్లాలోని అశ్వాపురం మండలం రామచంద్రాపురానికి చెందిన పగడాల కవితకు పదో తరగతి పూర్తి చేయగానే వివాహమైంది. కవితకు చదువుపై ఉన్న ఆసక్తిని ఆమె భర్త తుక్కాని శ్రీనివాసరెడ్డి గుర్తించి ప్రోత్సహించారు. అతని సలహా లు, సూచనలతో దూర విద్యా విధానంలో బీఏ, ఎంఏ (తెలుగు) పూర్తి చేశారు. ఆ తర్వాత 2015 లో పాల్వంచలోని మదర్‌థెరిస్సా కళాశాలలో బీఈడీ పూర్తి చేశారు. అనంతరం ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని ఆమె కష్టపడ్డారు.

కోచింగ్ లేకుండానే...

గరుకులాల్లో ఉద్యోగాన్ని సాధించేందుకు ఎలాంటి కోచింగ్‌ను కవిత తీసుకోలేదు. కేవలం తన ఇంటి వద్దనే ఆమె సాధన చేసే వారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతుండగానే గురుకుల టీచర్స్ నోటిఫికేషన్ విడుదల కావడంతో టీజీటీ, పీజీటీ విభాగాల్లో దరఖాస్తు చేసుకున్నారు. 102 మార్కులతో ప్రిలిమ్స్‌లో మెయిన్స్‌కు క్వాలీఫై అయ్యారు. అనంతరం మెయిన్స్‌లోనూ ఉత్తమ మార్కులను సాధించి పీజీటీ విభాగంలో మహిళల ఓపెన్ కేటగిరిలో 7వ ర్యాంకు, జనరల్‌లో 9వ ర్యాంకును సాధించి ఉద్యోగ బెర్తును ఖరారు చేసుకున్నారు. టీజీటీ విభాగంలోను 1:2 తో అర్హత సాధించారు.


భర్త మార్గదర్శకంలో..



నా భర్త శ్రీనివాసరెడ్డి స్ఫూర్తితో డిగ్రీ, పీజీ, బీఈడీను పూర్తి చేశాను. ఆయన మార్గదర్శకత్వంలోనే ఉద్యోగానికి అర్హత సాధించా ను. ఉద్యోగం సాధించాలన్న కసి, పట్టుదల ఉంటే మిగతావేమీ అడ్డుకావు. ప్రణాళిక, తగిన మెటీరియల్స్ తో సాధన చేయాలి. నా లక్ష్య సాధనలో భర్త, కుమారుడి సహాయ సహకారాలు మరువలేనివి. విద్యార్థుల్లో తెలుగుపై మమకారం, పట్టును పెంచేలా భోదన చేసేందుకు నా వంతు కృషి చేస్తా.

–పగడాల కవిత

తొలి వేతనం రామయ్యకే..


ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ శ్రావణ్‌కుమార్

భద్రాచలం: భద్రాచలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గంటా కృష్ణ, సాయి లక్ష్మీకుమారి దంపతుల కుమారుడు సందీప్ తన తొలి వేతనం రూ.51,116 భద్రాద్రి రామయ్యకు కానుకగా అందజేశారు. రామాలయంలో నిర్వహించే నిత్యాన్నదానికి ఆ విరాళాన్ని వినియోగించాలని కోరాడు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం కౌంటర్‌లో నగదును చెల్లించిగా.. ధ్రువీకరణ పత్రాన్ని ఆలయ ఏఈఓ శ్రావణ్ కుమార్ వారికి అందజేశారు.

ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'శ్రీరామ్స్' విద్యార్థులకు చోటు



విద్యార్థులను అభినందిస్తున్న రాంబాబు

పాల్వంచ: డిసెంబర్ 31వ తేదీన చెన్నై కల్‌పాక్ జేఎల్ జయలలిత ఇండోర్ స్టేడియంలో పతంజలి రిసర్చ్ సెంటర్, ఇండియన్ యోగా ఒలింపిక్ ఫెడరేషన్ నిర్వహించిన ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాల్వంచ శ్రీరామ్స్ పతంజలి యోగా అకాడమీ విద్యార్థులు వి.వైష్ణవి, వి.హిమశ్రీ, కె.గీత వర్షిణి, పి.హసిని, జి.గంగ వాత్సల్య, ఎస్.అక్షర, ఎస్.ఆధిర, టి.అనిరుధ్‌సాయి, యోగా గురువు ఎ.రాంబాబు 31 నిమిషాల్లో 31 యోగాసనాలు వేసి రికార్డ్ సృష్టించారు. యోగ గురువు రాంబాబు సోమవారం విద్యార్థులను అభినందించారు.


ఆలయం ఎదుట భక్తుల రద్దీ


పెద్దమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

పెద్దమ్మతల్లికి విశేష పూజలు

నూతన సంవత్సరంతో పెరిగిన రద్దీ

పాల్వంచరూరల్: మండల పరధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్యకొలువుదీరిన శ్రీకనకదుర్గ(పెద్దమ్మతల్లి)కి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరం కావడంతో ఆలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు క్యూలైన్ ద్వారా ఆలయంలోనికి ప్రవేశించి అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది చల్లగా చూడాలి తల్లి అంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా సహస్రనామార్చన, అభిషేకం చేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు అలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేషవస్త్ర ప్రసాదాలను అందజేశారు. సీఐగా ఉద్యోగోన్నతి పొందిన రూరల్ ఎస్ఐ సత్యనారాయణ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాసరావు, ఆలయకమిటీ చైర్మన్ కోడి బాలశౌరి, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

టెక్నికల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి
- టీఎస్‌కాప్ మొబైల్ అప్లికేషన్ ప్రారంభం

సాక్షి, కొత్తగూడెం: టెక్నికల్ పోలీసింగ్‌వైపు దృష్టి సారించాలని డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎస్పీలతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా టీఎస్‌కాప్ మొబైల్ అప్లికేషన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. అతివేగంగా నేరాలను అరికట్టేందుకు, తెలంగాణ పోలీస్‌ను స్మార్ట్ పోలీస్‌గా మార్చే మార్చేందుకు శాఖలోని 54 విభాగాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చే ఇంటిగ్రేటెడ్ యాప్‌గా టీఎస్‌కాప్ మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించినట్లు చెప్పారు. యాప్‌లో సైన్‌ఇన్ అయిన తరువాత అన్ని సర్వీసులు ఉపయోగించే విధంగా యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. సేఫ్టీ, సెక్యూరిటీ, అత్యవసరంగా స్పందించడం. నేరాలు నిరోధించడం, ట్రాఫిక్, ముందస్తుగా సమాచారం సేకరించడం, నేరాల విచారణ అందులో ముఖ్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) పి.రవీందర్, కొత్తగూడెం డీఎస్పీ ఎస్.ఎం.అలీ, 3టౌన్ సీఐ షుకూర్, 2టౌన్ సీఐ శ్రీనివాస్, 1టౌన్ సీఐ కుమారస్వామి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన అధికారులు..

ఎస్పీ అంబర్‌కిషోర్ ఝాను పలువురు జిల్లా అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ పుట్టినరోజు కావడంతో జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీనివాసరావు, సిబ్బంది రాజేష్‌తోపాటు పలువురు అధికారులు ఎస్పీకి పుష్పగుచ్ఛం అందచేసి పుట్టినరోజు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఖమ్మం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, సీపీ


కొత్తగూడెం: వేడుకలో ఎస్పీ రుమా, ఏఎస్పీ దత్





హ్యాపీ డే..

ఆధ్యాత్మికం, ఆనంద డో
'నూతన' తొలిరోజుకు

కాలం గిర్రున తిరిగి 'కొత్త' పొద్దు పొడిచింది. నూతన ఉత్సాహం నింపింది. రాబోయే భవిష్యత్‌పై ఆశలు రేపింది. ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి అంతటా సందడి చేయగా...తెల్లవారుజాము నుంచి ఆధ్యాత్మిక చింతన కనిపించింది. తొలిరోజును దైవసన్నిధిలో ఎక్కువమంది గడిపారు. సామాన్యుల నుంచీ అధికారులు, ప్రజాప్రతినిధుల దాకా అంతా..హ్యాపీ న్యూ ఇయర్ అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పకుంటూ ఆనందంగా కనిపించారు. చిన్నారులు, యువత తొలిరోజు కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచి..కేరింత కొట్టారు. కష్ట, నష్టాలు దూరం కావాలని అంతా ఆకాంక్షిస్తూ.. సరికొత్త జీవిత గమనంలోకి తొలి అడుగులు వేశారు.

- ఖమ్మంకల్చరల్


ఖమ్మం: నరసింహస్వామి ఆలయం వద్ద దర్శనా


భద్రాచలం: బాలికల హాస్టల్‌లో సందడి


ఖమ్మం: కేక్ తినిపిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత


ఖమ్మం: నరసింహస్వామి దేవాలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



వైరా: కొత్త సంవత్సరాన్ని సూచిస్తూ ముగ్గు వేస్తున్న మగువలు


కొత్తగూడెం: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


ఖమ్మం: కేక్ కట్ చేస్తూ చిన్నారుల కేరింత


కొత్తగూడెం: కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు శుభాకాంక్షలు తెలుపుతూ..


లికలతో
శ్రీకారం

...నికి బారులు తీరిన భక్తులు


కొత్తగూడెం: ఆకాశదీపాన్ని ఎగురవేస్తున్న యువకులు



ఉపాధి, ఉద్యోగావకాశాలకు చక్కటి లక్ష్యం

ఎందరికో దారి చూపిన బాస్కెట్‌బాల్ క్రీడ

బాస్కెట్ లాబాల్



ఖమ్మం స్పోర్ట్స్: బాస్కెట్ బాల్ క్రీడ ఎంత ఆసక్తికరంగా ఉంటుందో..అందులో ప్రతిభ చూపిన వారికి, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగిన వారికి అంతే స్థాయిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వరిస్తాయి. బాస్కెట్ బాల్ క్రీడలో ఎదగాలని గోల్ (లక్ష్యంగా) పెట్టుకుని..ఆడితే ఉపాధి తథ్యమని చాటిన వారు జిల్లాలో అనేకమంది ఉన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ఆవకాశాలు అనేకం లభిస్తాయి. ఖమ్మం నుంచి చాలామంది సీనియర్ క్రీడాకారులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు స్పోర్ట్స్ కోటా ద్వారా చేస్తూనే అయా శాఖల తరపున తమ ప్రతిభను మెరుగు పరుచుకుంటున్నారు. ఆ శాఖకు కీర్తి తెచ్చిపెడుతున్నారు. రాష్ట్రంలో సర్వీసెస్, రైల్వేస్, ఎస్‌బీఐ, పోలీస్, ఎక్సైజ్, టీఎస్‌ఆర్టీసీ, టెలికం తదితర సంస్థలు క్రీడల్లో అత్యుత్తమ నైపుణ్యం ప్రదర్శించిన వారిని నేరుగా తమ శాఖలో ఉద్యోగ ఆవకాశం కల్పిస్తున్నాయి. ఆ శాఖ జట్టు తరపున ఆడిస్తున్నాయి. ప్రధానంగా ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్, పీజీ, డిగ్రీ సీట్లను స్పోర్ట్స్ కోటాలో విద్యార్థులు నేటికీ పొందుతుండడం విశేషం.

ఆడారు..నౌకరీ కొట్టారు..

బాస్కెట్‌బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభ చాటుకుని..స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు పొందిన వారు వివిధ శాఖల్లో ఉన్నారు. నేటికీ బాస్కెట్‌బాల్‌ను ఆదరిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సీనియర్ క్రీడాకారులు ఎస్.రాజేంద్రప్రసాద్(రైల్వే ఏఎస్పీ), జె. విజయసారధి(పోలీస్ ఏసీపీ), ఎం.ప్రతాప్‌రెడ్డి (ఎక్సైజ్ సూపరింటెండెంట్), కె.రాజశేఖర్(రాము)(పోలీస్ సీఐ) ఎస్.గిరి ప్రసాద్(పోలీస్ సీఐ), కె.రమేష్(సింగరేణి సూపరింటెండెంట్), ఎంవీ.రమణయాదవ్ (పంచాయతీరాజ్), సుజిత్ కోర్ (సర్వీసెస్), పీవీ.రమణ(పీఈటీ), కె.కృష్ణమూర్తి(పీఈటీ), కె.సైదులు (డీఎస్‌ఎబాస్కెట్‌బాల్)ఉన్నారు. ఇంకా జాతీయస్థాయిలో రాణిస్తున్న ఎం.భరత్‌చంద్ర(ఎంపీఈడీ), ఎం.చంద్రకాంత్(డిగ్రీ) ఇద్దరూ అన్నదమ్ములే కాకుండా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగావకాశాలు పొందేందుకు కృషి చేస్తున్నారు. సీనియర్ మహిళా క్రీడాకారిణుల్లో కె.సునీలా ఉన్నారు.


జె.విజయసారథి


ఎం.ప్రతాప్‌రెడ్డి


కె.రాజశేఖర్‌రాజు


ఎస్. రాజేంద్రప్రసాద్


ఎస్.గిరిప్రసాద్


పీవీ.రమణ


సజిత్‌కోరి


ఎంవీ.రమణ


డీవై.చౌదరి


కె.శ్రీనివాస్‌రాజు

నేటినుంచి రాష్ట్ర సీనియర్ బాస్కెట్‌బాల్ టోర్నీ

ఖమ్మంలోని పెవిలియన్‌గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ టోర్నీ జరగనుంది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో మ్యాచ్‌లు కొనసాగనున్నాయి. పెవిలియన్ గ్రౌండ్‌లోని బాస్కెట్‌బాల్ కోర్టు ప్రాంగణానికి సీనియర్ బాస్కెట్‌బాల్ కోచ్, డిప్యూటీ డైరెక్టర్ జుజ్జూరు సారయ్య ప్రాగణంగా నామకరణం చేశారు. రైల్వేస్, ఎస్‌బీఐ, ఆర్టీసీ సంస్థల ప్రముఖ క్రీడాకాకారులు తలపడనున్నారు. అవసరమైన పనులన్నీ పూర్తి చేశామని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవీ.రమణయాదవ్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ హాజరుకానున్నారు.


గ్రౌండ్‌లో పనుల పరిశీలన

ఇదీ పోటీల చరిత్ర..

కొత్తగూడెంలో తొలి సబ్‌జూనియర్ జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు జరిగాయి. 1983లో కొత్తగూడెంలో సీనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు, 1992లో జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలు, 2006 సీనియర్ రాష్ట్రస్థాయి పోటీలు కొత్తగూడెంలో, 2008లో ఖమ్మంలో రాష్ట్రస్థాయి పోటీలు, 20011 ఖమ్మం సబ్‌జూనియర్, 2014ఖమ్మంలో యూత్ బాస్కెట్‌బాల్ పోటీలు జరిగాయి.

భద్రాద్రి కొత్తగూడెం | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

నల్లనేలలలో నయా జోష్

సింగరేణివ్యాప్తంగా నూతన సంవత్సరం(2018) వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గనులు, కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేశారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా లోని వివిధ గనులు, కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌లు కట్ చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు. జీఎం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏరియా జీఎం కేవీ రమణమూర్తి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న జీఎం, కార్యాలయ సిబ్బంది

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన(కుమురంభీం జిల్లా): బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి–1 ఓసీపీలో ప్రాజెక్టు అధికారి కొండయ్యతో పాటు అధికారులు, కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇన్‌చార్జి మేనేజర్ నారాయణ, సంక్షేమాధికారి వేణు, ఇంజనీర్లు జ్ఞానేశ్వర్, చుక్కయ్య, వేణుగోపాల్, సర్వే అధికారి శెట్టి, డిప్యూటీ మేనేజర్ సునీల్, సౌరబ్ సుమన్ అదికారులు, కార్మికులు పాల్గొన్నారు.



డోర్లి–1 ఓసీపీలో కేక్ కట్ చేస్తున్న అధికారులు

రామగుండం-2 ఏరియాలో..

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): రామగుండం–2 ఏరియా పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టులో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు సైటాఫీస్‌లో ఆర్జీ–2 జీఎం విజయబాబు న్యూ ఇయర్ కేక్ కట్‌చేసి స్వీట్లను పంచిపెట్టారు. ప్రాజెక్టు అధికారి రమేష్, మేనేజర్ వెంకటయ్య, సేఫ్టీ అధికారి రాముడు, సంక్షేమాధికారి సునీల్ పాల్గొన్నారు.



ఓసీపీ–3 కేక్ కట్ చేస్తున్న జీఎం విజయబాబు

మణుగూరు ఏరియాలో..

మణుగూరు(భద్రాద్రి కొత్తగూడెం): మణుగూరు ఏరియాలోని జీఎం కార్యాలయంలో జీఎం సీహెచ్ నర్సింహారావు కేక్ కట్ చేశారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2017డిసెంబర్‌లో 113శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. మణుగూరు ఓసీలో ఫ్రీ వేబెన కోల్ సిస్టం పనులకు అనుమతులు వచ్చాయని, ఓసీకి ఫిబ్రవరి నెలాఖరులోగా మరో రెండు నూతన భారీ షావెల్స్ వస్తున్నాయన్నారు. ఎస్వోటు జీఎం ఎం సురేష్, పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, డీజీఎం సివిల్ సధాకర్, డీజీఎం ఐబీ బి రవి, డీజీఎం ఫైనాన్స్ వి రామారావు, ఏఎస్‌వో కారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో..



కేక్ కట్ చేస్తున్న జీఎం సుభాని

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జీఎం సుభాని కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం పీవీ సత్యనారాయణ, ఏజీఎం ఫణి, డీజీఎం(పర్సనల్) జే చిత్తరంజన్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పిట్ సెక్రెటరీ రాళ్లబండి రాజన్న పాల్గొన్నారు.

ఇల్లెందు ఏరియాలో..

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం): ఇల్లెందు ఏరియాలోని 21 ఇన్‌క్లైన్ భూగర్భ గనిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ కేక్ కట్‌చేసి కార్మికులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంటు బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



21 ఇంక్లైన్ గనిలో..

మందమర్రి ఏరియాలో..

మందమర్రి(మంచిర్యాల జిల్లా): మందమర్రి ఏరియాలోని సివిల్ కార్యాలయంలో ఏరియా జీఎం రాఘవులు కేక్‌కట్ చేసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రాజశేఖర్, ఈఈ జయప్రకాష్‌రెడ్డి, సూపర్‌వైజరు రాం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జీఎం రాఘవులు

'సేవ్ సింగరేణి-సేవ్ వర్కర్స్' ఉద్యమం..

ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా):

కార్మిక సమస్యల పరిష్కారానికి 'సేవ్ సింగరేణి–సేవ్ వర్కర్స్' పేరుతో జనవరి నుంచి జూన్ వరకు దశలవారీగా పోరాటం చేయనున్నట్లు ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీలోని నాయకులు రెండు బృందాలుగా ఏర్పడి అన్ని గనులు, ఓసీపీల లో పర్యటించి గనుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుంటారని ఆయన వివరించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి టీబీజీకేఎస్ గెలిచినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఇప్పటికీ రక్షణ సమావేశాలు జరగకపోవడంతో కార్మికులు ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని పేర్కొన్నారు. 2016 అక్టోబర్ 6వ తేదిన, 2017 సెప్టెంబర్ 27వ తేదిన ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, కానీ వాటిని నెరవేర్చడంలో యూనియన్, పార్టీ, యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంత జరుగుతున్నా టీబీజీకేఎస్ నాయకులు కనీసం కేసీఆర్‌ను అడిగే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. ప్రారంభించబోయే కొత్త బొగ్గు గనుల్లో కార్మికుల వారసులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బడికెల రాజలింగం, ఎస్.నర్సింహరెడ్డి, గుమ్మడి కుమారస్వామి, పి.ధర్మపురి, సదానందం, బర్ల మనోహర్, వంగల విజయమోహన్, సాగర్, జగన్, వెంకటేశ్వర్లు, గుండేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థలకు సరిపడా బొగ్గు సరఫరా చేస్తాం

సీఎండీ శ్రీధర్



సింగరేణి(కొత్తగూడెం)/కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా) జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును నిరంతరాయంగా సరఫరా చేసేందుకు సింగరేణి సిద్ధంగా ఉందని సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన 9 మాసాల్లో సింగరేణి సంస్థ ఉత్పత్తి, రవాణా, ఓవర్‌బర్డెన్లలో వృద్ధి రేటు సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. 2016 డిసెంబర్‌లో 427 లక్షల టన్నుల బొగ్గును రవాణాచేయగా, ఈఏడాది 9శాతం అదనంగా 467 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిందని తెలిపారు. 2016లో 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్‌ను తీసిన సంస్థ 2017లో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ వెలికితీసిందని వివరించారు. 9నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461లక్షల టన్నులు కాగా కంపెనీ 101 శాతంతో 467లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిపిందని తెలిపారు. డిసెంబర్ 27వ తేదీన ఈ ఆర్థిక సంవత్సరంలో సరికొత్త రికార్డ్‌గా కంపెనీలో ఒక్కరోజులో 2లక్షల 12వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2లక్షల 16 వేల టన్నుల బొగ్గు రవాణా రవాణా జరిపినట్లు వివరించారు. బొగ్గు ఉత్పత్తికి అధికారులు, కార్మి కులు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి

డైరెక్టర్(ఆపరేషన్స్) చంద్రశేఖర్



మాట్లాడుతున్న డైరెక్టర్ చంద్రశేఖర్

సింగరేణి(కొత్తగూడెం): ప్రస్తుత పోటీ ప్రపంచంలో సింగరేణి నిలదొక్కుకోవాలంటే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఏరియాలోని పీవీకే గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈఅండ్ ఎం డైరెక్టర్ సలాకుల శంకర్‌తో కలిసి మాట్లాడారు. ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉంటూ, రక్షణ చర్య లు పాటించాలన్నారు. పీవీకే–5బీ గనిలో ఇటీవల ప్రవేశపెట్టిన మూడు ఎల్‌హెచ్‌డీలను వినియోగించి ఉత్పత్తిశాతాన్ని పెంచాలని కోరారు. అనంతరం ఏరియాలలోని భూగర్భ గనుల పనితీరును ఆయన పర్యవేక్షించారు. కార్పొరేట్ జీఎం రుష్యేంద్రుడు, టీవీరావు, ఏరియా జీఎం కేవీ రమణమూర్తి, ఏజీఎం సత్యనారాయణ, ఏజెంట్లు బైద్య, జీపీరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ తివారి, డీజీఎం ఐఈ జ్యోతి, వీకే–7 మేనేజర్ కనకయ్య, పీవీకే–5బీ మేనేజర్ శ్రీనాథ్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..



ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో ‘తేనెశుద్ధి’

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



“ శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.


తెలంగాణలోనే తొలి కర్మాగారం..



ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

గిరిజనులకు కిలోకు రూ.140



మన కొత్తగూడెం
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం । జనవరి । 2 । 2018

వెండితెర



తెలుగు:
ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), లచ్చి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). జవాన్: దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), ఖాకీ: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), సప్తగిరి ఎల్ఎల్‌బీ: శ్రీపూర్ణ (కొత్తగూడెం), గృహం: వేణుగోపాల్ (పాల్వంచ), లండన్ బాబులు శాంతి, (పాల్వంచ), తొలి పరిచయం: పరమేశ్వరి (కొత్తగూడెం)

యోగా శిక్షణ తరగతులు ప్రారంభం



యోగాభ్యాసం చేస్తున్న సింగరేణి డైరెక్టర్లు, ఉద్యోగులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా యోగా శిక్షణా తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు చంద్రశేఖర్(ఆపరేషన్స్), బి.భాస్కర్ రావు,(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), సలాకుల శంకర్ (డైరెక్టర్ ఈఅండ్ఎం) పాల్గొని శిక్షణ పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశానుసారంగా హెడ్డాఫీస్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటలనుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ధ్యాన శిక్షకులు మార్తాండ, విజయలక్ష్మి, శ్రీనివాసరాజు, బాబురావులు ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇవ్వడంపై హర్షం

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగులకు 2018 నూతన సంవత్సర కానుకగా ఒక ఇంక్రిమెంట్ ఇవ్వడంపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (1104) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం హైదరబాద్‌లోని సీఎండీ డి.ప్రభాకర్ రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎండిని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిబాబు, వేణు, సుదీర్, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో టీఆర్ఎస్ విఫలం

జూలూరుపాడు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ వైరా నియోజకవర్గ నాయకుడు బానోతు లాల్‌సింగ్ ఆరోపించారు. సోమవారం జూలూరుపాడులో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీఆర్ఎస్ అరాచక పాలన కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాయకులు యల్లంకి మధు, ఎస్‌కే.నాగుల్ మీరా, చింతా స్వరాజ్‌రావు, దేవినేని జనార్ధన్, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, ఎస్‌కే. మీరావలి తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన కుమారస్వామి

కొత్తగూడెంఅర్బన్: మూడు నెలలుగా ఖాళీగా ఉంటున్న వన్ టౌన్ సీఐ పోస్టు ఎట్టకేలకు భర్తీ అయ్యింది. ఇటీవల జరిగిన ఎస్ఐల ఉద్యోగోన్నతుల్లో భాగంగా మణుగూరులో ఎస్ఐగా పనిచేసిన కన్నం కుమారస్వామిని సోమవారం స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు సీఐగా నియమించారు. నూతన సంవత్సరం సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో న్యూఇయర్ వేడుకలు జరిపారు. సీఐ కుమారస్వామి కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు.

బీసీహాస్టల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

పాల్వంచ: పాల్వంచ పట్టణ, మండల బీసీ కులాల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఐఖ్య వేదిక అధ్యక్షుడు బుడగం రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి సురేందర్ రూ.15వేల విలువ చేసే ఆల్ ఇన్‌వన్ గైడ్లు, పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ మెటీరియల్స్ అందించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి పగిళ్ళ వెంకటేశ్వర్లు, దుబ్బా చెన్నమల్లు, తోట మల్లేశ్వరరావు, జమాల్ సైదులు, కాపర్తి వెంకటాచారి, మస్నా శ్రీను, బాడిశ శంకర్ రావు, చెలకపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్ విజయం ఖాయం

మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు



కేక్‌కట్ చేస్తున్న వనమా

కొత్తగూడెంరూరల్/పాల్వంచ: 2019లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణం, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నూతన సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ రజాక్, జెడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతిరావు, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కాసుల ఉమరాణి, కాసుల వెంకట్, బత్తుల వీరయ్య, ఎమ్డీ గౌస్, ఎస్‌కే అన్వర్‌పాషా, డాక్టర్ ఖాన్, సకినాల వెంకన్న, జక్కుల సుందర్, బొందుగుల శ్రీధర్, బాల ప్రసాద్‌వాలి ఉన్నారు.

అందరికీ మంచి జరగాలి

కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎడవల్లి కృష్ణ



కేక్‌కట్ చేస్తున్న ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెంఅర్బన్: నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎడవల్లి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌సీఎం చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాదర్స్ తామస్‌రెడ్డి, మాథ్యూస్, నాయకులు నవతన్, రాజు, రాసిక్, వినోద్, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

7న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం వార్షికోత్సవం

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం 10వ వార్షికోత్సవ సభ ఈనెల 7వ తేదీన జరగనుందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి.హుస్సేన్ అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ఎంపీ పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జరిగే వార్షికోత్సవ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల ఉషారాణి, జిల్లా అధ్యక్షులు పి.హస్సన్, నాయకులు భానుమతి, మునీల, శ్రీదేవి, లక్ష్మి, రాధ, రమ్య, తులసీ రామరాజు, అన్వర్‌పాషా, వశీం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం

కొత్తగూడెంటౌన్: శ్రీనగర్ కాలనీలోని శ్రీ చండీ సర్వాజ్ఞ పీఠం ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు దిండిబోట్ల రామనుజ కుమారశర్మ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఎస్పీ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు



డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ, పక్కన పోలీస్ అధికారులు

కొత్తగూడెంఅర్బన్: నూతన సంవత్సరంతోపాటు ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా పుట్టినరోజును పురస్కరించుకుని ఎస్పీ కార్యాలయంలో సోమవారం కొత్త ఏడాది వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీసు, వివిధ శాఖాల అధికారులు ఎస్పీకి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గాంధీపథం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చింతల చెర్వుగెర్షోము ఆధ్వర్యంలో ఎస్పీ శాంతికి చిహ్నంగా పావురాలను ఎగరవేశారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పి.రవీందర్, కొత్తగూడెం డీఎస్పీ ఎస్‌ఎం.అలీ, పాల్వంచ డీఎస్పీ బి.శ్రీనివాసులు, ఇల్లెందు డీఎస్పీ ప్రకాశ్‌రావు, మణుగూరు డీఎస్పీ ఆర్. సాయిబాబా, ఏఆర్ డీఎస్పీ కుమార్‌స్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, ఎస్బీ సిబ్బంది, స్థానికులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

జూలూరుపాడు:

టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం పాపకొల్లు, అన్నారుపాడు, కొత్తూరు తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నూతన సంవత్సరం క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ వైరా నియోజకవర్గ నాయకుడు లకావతు గిరిబాబు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి టీఆర్ఎస్ వాటి అమలులో విఫలమైందన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రోకటి సురేష్, నున్నా కృష్ణయ్య, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt





C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. *Ans:* 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. *Ans:* 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother *Ans:* 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. *Ans:* 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. *Ans:* 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. *Ans:* 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V

⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 *Ans:* 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2


9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనె టీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి రంగులు వేయండి










ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



భద్రాద్రి కొత్తగూడెం | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

సమష్టి కృషితో ప్రగతిబాట

జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



చుంచుపల్లి:

భద్రాద్రి కొత్తగూడెంను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 2018లో పనిచేస్తామని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో జిల్లాను అన్నిరంగాల్లో మరింత ప్రగతిపథంలో నిలబెట్టేందుకు సరికొత్త ఆలోచనలతో ముందడుగు వేస్తామని పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సోమవారం ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

గతేడాది పాలన సంతృప్తినిచ్చింది..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాలనా పరంగా 2017 సంవత్సరం ఎంతో సంతృప్తినిచ్చింది. కొత్తజిల్లా నేపథ్యంలో మొదట పాలనా పరంగా కొన్ని ఆటు పోట్లు ఎదురైనా సమష్టి కృషితో వాటిని అధిగమించాం. జిల్లాను ప్రగతిబాటలో నడిపించేలా చేశాం. దీనికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎంతగానో సహకరించారు. జిల్లా అభివృద్ధిలో వీరి భాగస్వామ్యం మరువలేనిది. జిల్లాను రాబోయే రోజుల్లో స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. ఇందుకోసం అధికార యంత్రాంగం విశేషంగా కృషిచేస్తోంది. ప్రజల వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. స్వచ్ఛ భారత్‌మిషన్‌లో భాగంగా ఈ ప్రక్రియ ప్రజా ఉద్యమంలా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 94,305 మరుగు దొడ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకోగా.. అవి ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో జిల్లాలో 89,111 మరుగుదొడ్లను మంజూరు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 మండలాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల పర్యవేక్షణ బాధ్యతలను చూడటానికి జిల్లాస్థాయి, అధికారి ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాం. ఈ ఏడాది మార్చి నాటికి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాం.

ఉపాధి హామీకి రూ. 106కోట్లు మంజూరు..

జిల్లాలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రతికూలీకి పనికల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం. 2017–18 సంవత్సరానికి రూ. 54.91లక్షల పనిదినాలను లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు రూ. 36.84లక్షల పనిదినాలను మాత్రమే పూర్తిచేశాం. ఉపాధిహామీ పథకంలో రూ.106.17 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. అడిగిన ప్రతికూలీకి పని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ ఏడాది నూరుశాతం పని దినాలను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాం. వైద్య, విద్యా రంగాలకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను నేరుగా అర్హులకు చేరవయ్యేలా చర్యలు తీసుకున్నాం. ముఖ్యంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పెన్షన్లు వంటి పథకాల అమలులో పురోగతిలో ఉన్నాం. ఇక డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జిల్లా అగ్రభాగాన దూసుకెళుతోంది. మిషన్ కాకతీయలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు ఎక్సలెన్సీ అవార్డు రావడం ఆనందంగా ఉంది. వ్యవసాయ రంగంలో సాగు విస్తీర్ణం, దిగుబడులను పెంచేలా చర్యలు తీసుకున్నాం. జిల్లాలోని మారుమూల గ్రామాలకు రోడ్ల సదుపాయాలను కల్పించడమే కాకుండా మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రం వరకు రెండు వరసల రహదారుల నిర్మాణాలను చేపట్టాం. సీతారామ ప్రాజెక్టు భూసేకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జిల్లాలో యువత, మహిళలకు ఉపాధి,ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేసేందుకు మరింతగా కృషిచేస్తున్నాం. 2018లో ప్రజలకు పాలన మరింత చేరవయ్యేలా చర్యలు తీసుకుంటాం. వివిధ శాఖల వారీగా ఉన్న లోటు పాట్లను సరిదిద్దుకొని జిల్లా సమగ్రాభివృద్ధికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతాం.

5న భువనగిరిలో రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

సూపర్‌బజార్(కొత్తగూడెం):

భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 5న సాయంత్రం ఐదు గంటలకు తెలంగాణ రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నారని ఉమ్మడి జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.మల్లేష్ సోమవారం తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని పూణేలో ఫిబ్రవరి చివరివారంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజేస్తారన్నారు. మొదటి బహుమతిగా 2రూ.లక్షలు, ద్వితీయ బహుమతిగా 1.5లక్షలు, తృతీయ బహుమతిగా ఒక లక్ష రూపాయలు ప్రకటించారని తెలిపారు. వీటితోపాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్‌లు కూడా ఇస్తారని చెప్పారు. ఉత్సాహవంతులైన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొనాలని కోరారు. వివరాలకు 9989521531, 7386799876 సంప్రదించాలని సూచించారు.

ఎస్పీ, కలెక్టర్‌కు శుభాకాంక్షలు

కొత్తగూడెంఅర్బన్, కొత్తగూడెం:

నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ, రాంకిషన్‌కు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లు వెంకటరెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె వెంకటరెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, కమల్, మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు జుగల్ కిషోర్ కండెల్, పల్లపోతు శ్రీనివాస్, కె.రాజేంద్రప్రసాద్, ఆనంద్, పి.నాగేశ్వరరావులున్నారు.



కొత్తగూడెం: ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెద్దమ్మతల్లి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జలగం

పాల్వంచరూరల్: శ్రీకనకదుర్గ(పెద్దమ్మతల్లి) నూతన సంవత్సర 2018 క్యాలెండర్‌ను సోమ వారం కొత్తగూడెంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ కోడిబాలశౌరి, ధర్మకర్తలు ఆరుద్రసత్యనారాయణ, చారుగుండ్ల రమేష్, మేస శాంత, కొత్తవెంకట్‌రెడ్డి, భూక్యా చంద్రశేఖర్, యల్లావుల రాజమల్లు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సందర్శకులతో కిన్నెరసాని కళకళ



కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి



డీర్‌పార్కులోని దుప్పలను వీక్షిస్తూ..



బోటింగ్ వద్ద..

పాల్వంచరూరల్: పర్యాటక ప్రాంతమైన కిన్నెరసాని సోమవారం సందర్శకులతో కళకళలాడింది. నూతన సంవత్సరం నేపథ్యంలో వివిధ ప్రాంతాలనుంచి కిన్నెరసాని అందాలను చూసేందుకు భారీగా తరలివచ్చారు. డీర్ పార్కులో దుప్పులు, నెమళ్లతోపాటు, రిజర్వాయర్‌లోని నీటిమట్టాన్ని వీక్షించారు. అనంతరం బోటింగ్ చేశారు. సోమవారం 1620మంది పర్యాటకులు కిన్నెరసానిని సందర్శించడం ద్వారా వైల్డ్‌లైఫ్ చెక్ పోస్టుకు రూ.21,360 ఆదాయం, 300 మంది బోటింగ్ చేయడం ద్వారా రూ.23,560 ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

హలో సాక్షి..

అశ్వారావుపేట	9848264234
అశ్వారావుపేట రూరల్	9441167892
దమ్మపేట	9908037645
ములకలపల్లి	9666359181
చంద్రుగొండ	9441421611
అన్నపురెడ్డిపల్లి	9704600971

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మన అశ్వారావుపేట

మంగళవారం | జనవరి | 2 | 2018

నయా జోష్

కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం

దమ్మపేట: నవ వసంతంలోకి అడుగుపెట్టేందుకు 2017 సంత్సరానికి వీడ్కోలు పలుకుతూ కోటి ఆశలతో 2018 కు ఘనంగా స్వాగతం పలికారు. గడిచిన ఏడాది ఆర్థికంగా అటు రైతులను కుంగదీసినా, ఇటు వ్యాపారులను దెబ్బతీసినా, ఉద్యోగులను నిరాశపరిచినా, విద్యార్థులను ఇబ్బంది పెట్టినా వెనుకడుగు వేయకుండా రాబోయే కాలమైనా కలిసి రాకపోతుందా అనుకుని కొత్త సంత్సరానికి పూల పాన్పు వేసి స్వాగతం పలికారు. పిల్లలనుంచి పెద్దల వరకు అర్ధరాత్రి వరకు నూతన సంవత్సర వేడులను జరుపుకున్నారు. ముఖ్యంగా యువత నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన దమ్మపేటతో పాటు మండలంలోని గ్రామాల్లో యువకులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాల వారు, మహిళలు ఎవరికి వారే కొత్త సంవత్సర వేడుకల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పార్టీలను నిర్వహించుకుని నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగవల్లులతో కొత్త సంవ్సరానికి స్వాగతం పలికారు.

సుధాపల్లి చర్చిలో:
మండల పరిధిలోని సుధాపల్లి బెరాకా చర్చిలో సోమవారం నూతన సంవ్సతర వేడుకలను పాస్టర్ కొండపల్లి స్టీవెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. పలువురు పేద మహిళలకు స్టీవెన్స్ చీరలను పంపిణీ చేశారు. చర్చి ఆవరణలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రాయల సతీష్ (మెడికల్‌షాప్), చెట్టిపోగు సురేష్, పాస్టర్లు ఎలికే ఏసుపాదం, ఏలీషా, సూరం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి నూతన సంవవత్సరానికి స్వాగతం పలికారు.



సుధాపల్లి బెరాకా చర్చిలో కేక్‌ను కట్ చేస్తున్న పాస్టర్లు

నూతన సంబరాలు



కేక్‌కట్ చేస్తున్న కృష్ణారెడ్డి

చంద్రుగొండ: మండలంలో 2018 ఏడాది నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 ఏడాదికి స్వాగతం పలుకుతూ ఆదివారం రాత్రి నుంచి సంబరాలు చేసుకున్నారు. చంద్రుగొండలోని ప్రధాన సెంటర్‌లో ఫ్లెక్సీలు పెట్టారు. రాజకీయ పార్టీల నాయకు లు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, యువత ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్ధరా త్రి కేక్‌లు కట్ చేశారు. ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన కేక్‌ను జెడ్పీటీసీ సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సారేపల్లి శేఖర్ కట్ చేసి పంపిణీ చేశారు.

ఘనంగా వేడుకలు..


అన్నపురెడ్డిపల్లి: మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలను జరుపుకున్నారు. గుంపెన పంచాయతీలో మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భీముడు, ముద్రగడ వెంకటేశ్వర్లు, అహ్మద్, నందిగామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపురంలో ముగ్గు వేస్తున్న యువతి

ఉత్సాహంగా స్వాగతం





కేక్ కట్ చేస్తున్న దృశ్యం, (ఇన్‌సెట్) అందంగా అలంకరించిన రంగవల్లి

అశ్వారావుపేటరూరల్:
హ్యాపీ న్యూ ఇయర్.. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చిన్న పెద్దలంతా కలిసి నూతన సంవత్సరానికి ఆదివారం రాత్రి నుంచే స్వాగతం పలికారు. దీంతో ఎక్కడ చూసిన పండగ వాతావరణమే కనిపించింది. వాట్సాప్, సెల్ మెస్సేజ్‌లతో ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఉత్సహంగా గడిపారు. మండల పరిధిలోని నారాయణపురం, వినాయకపురం, ఆసుపాక, ఊట్లపల్లి, నారంవారిగూడెం, అచ్యుతాపురం, అనంతారం, గాండ్లగూడెం, జమ్మిగూడెం, మామిళ్లవారిగూడెం, నందిపాడు, తిరుమలకుంటతో పాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర సంబురాలను నిర్వహించారు. ఇంటి ముంగిట్లో రంగు రంగుల ముగ్గులు వేసి 2018వ సంత్సరాన్ని ఘనంగా స్వాగతం పలికారు. రాత్రి 12గంటల సమయంలో కేక్‌లు కట్ చేసి, బంధు మిత్రులకు పంపిణీ చేసుకున్నారు. అలాగే అన్ని గ్రామాల్లో బాణ సంచాలు కాల్చారు. నూతన ఏడాది సందర్భంగా వినాయకపురంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో, మామిళ్లవారిగూడెంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయాల్లో 'నూతన' పూజలు

అన్నపురెడ్డిపల్లి: మండల వ్యాప్తంగా న్యూఇయర్ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31 అర్ధ రాత్రి నుంచి గ్రామాల్లో న్యూఇయర్ సందడి కనిపించింది. ముఖ్యంగా మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట, రాజాపురం, అబ్బుగూడెం, పెంట్లం, మర్రిగూడెం గ్రామాల్లో యువకులు కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకొని కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. జనవరి 1 పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయాలైన శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని, శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాన్ని అధికారులు ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి దేవాలయాల వద్ద రద్దీ వాతావరణం కనిపించింది.



శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భద్రత నడుమ సంబరాలు

అశ్వారావుపేట: నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్ట భద్రతల మధ్య సంబురాలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 5గంటల నుంచే అశ్వారావుపేటలో సీఐ టీ రవికుమార్, ఎస్సై ఎం.అబ్బయ్యలు వేర్వేరుగా వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. వేగంగా వాహనాలు నడుపకుండా, మద్యం తాగి వాహనాలు నడుపకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు.



బ్రీత్ ఎనలైజింగ్ చేస్తున్న ఎస్సై అబ్బయ్య

గ్రామాల్లో సందడి

ములకలపల్లి: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలో చిన్నా పెద్దా అంతా కలిసి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. రాత్రి 12 గంటల సమయంలో గ్రామాల్లో ఇక కూటమిగా చేసి పాటలు పడుకుంటూ, డాన్స్‌లు చేసుకుంటూ కేక్‌లు కట్‌చేసి కొత్త సంవత్సరంలోకి అడుగులు పెట్టారు. మేము చేసే ప్రతి కార్యం సిద్ధించాలని, ప్రతిఒక్కరు తోటి వారిపట్ల ప్రేమ, నమ్మకం, స్నేహ బావంతో మెలగాలని కోరుకుంటు, కేకును ఒకరికి ఒకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



వెండితెర



తెలుగు

ఎంసీఏ: సాయిసుమన్ అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

బాబాకు వెండిపాదుకలు

ములకలపల్లి: మండల కేంద్రమైన ములకలపల్లిలో కొలువై పైజలందుకుంటున్న సాయిబాబాకు కొదుమూరి నాగారావు జ్ఞాపకార్థం, అతని కొడుకు గోపాల్‌రావు రూ.25వేల విలువగల వెండి పాదుకలు సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దీంతో ఆలయ జనరల్ కమిటీ సభ్యులు వేణుగోపాల్ మాట్లాడుతూ.. తండ్రి జ్ఞాపకార్థం తనయులు దేవునికి పాదుకలు సమర్పించడం మంచి విషయమన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరు ధన రూపంగా, భక్తిరూపంగా ఆలయ అభివృద్ధికి తోడ్పడాలి ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ కొదుమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వెండి పాదుకలు సమర్పిస్తున్న దృశ్యం

రాహుల్ నేతృత్వంలోనే కాంగ్రెస్ బలోపేతం

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సున్నం నాగమణి



మాట్లాడుతున్న సున్నం నాగమణి

అశ్వారావుపేటరూరల్: ఏఐసీసీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ పగ్గాలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీకు విశేష ఆదరణ వస్తుందని, అన్ని ప్రాంతాల్లో మరింత బలపడుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సున్నం నాగమణి అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో సోమవారం ఆమె చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, అధికార, ప్రతి పక్ష పార్టీల ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అభివృద్ధి, నిరుపేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో కూడా పార్టీకే ప్రజాధరణ దక్కుతుందన్నారు. కేంద్రం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే అధికారం దక్కుతుందని, ఇప్పటివకే అధికార పార్టీలైన టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భయం పట్టుకుందన్నారు. హామీలను విస్మరించి, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ పాలనకు త్వరలనే చరమ గీతం పడుతుందన్నారు. అనంతరం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, టీడీపీ పార్టీలకు చెందిన చిప్పల భద్రారెడ్డి(వార్డు మెంబర్), గోళ్ల నాగిరెడ్డి, రెడ్డిమళ్ల కృష్ణ గౌడ, రేపాని నాగరాజు, సురేష్‌రెడ్డి ఏసురెడ్డి, శివ, నవీన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డితోపాటు సుమారు 20 కుటుంబాలు ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమావేశంలో పీసీసీ బొడ్డు నాగభూషణం, జిల్లా ఓబీసీ చైర్మన్ తుమ్మా రాంబాబు, జుజ్జురు దుర్గారావు, నాయకులు శాఖ చక్రధరరావు, వేల్పుల నాగేశ్వరరావు, బొల్లు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు.. నందన వనాలు

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మొక్కల పెంపకం ● ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువులు

దమ్మపేట: ఆ పాఠశాలల ప్రాంగంణంలోకి అడుగు పెట్టగానే మనస్సుకు ఎంతో హాయిగా అనిపిస్తుంది. దమ్మపేట మండలంలోని పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల, పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాలలు చల్లని వాతావరణానికి, పర్యావరణ పరిరక్షణకు నిలువెత్తు నిదర్శనంలా కనిపిస్తున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఇక్కడ ఫలితాలు రావడమేకాదు.., పచ్చదనం పరిరక్షణలోనూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.



పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాల



పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల

పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాల

ఆ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల ఆహ్లాదానికి చిరునామా ఆ పాఠశాల ప్రాంతాలు హరితమయంగా మారాయి.. పాఠశాల ఆవరణలో నాడు నాటిన వివిధ రకాల మొక్కలు నేడు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. దీనికి ఆ పాఠశాల్లో మొక్కలు పెంపకానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు చేస్తున్న కృషి ఫలితమే.. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించిన వారు తమ పాఠశాల ఆవరణల్లో మొక్కలు పెంచుతూ పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా కృషి చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతపై దృష్టిపెట్టి నిత్యం శ్రమదానంతో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. పచ్చదన కమిటీలు ఏర్పాటు చేసుకుని మొక్కల పెంపకంపై దృష్టిపెట్టారు.

ఉపాధ్యాయులు ప్రోత్సాహం..

పెద్దగొల్లగూడెం విద్యార్థినిల కృషి, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వెరసి ఆ పాఠశాల హరిత వనంగా మారింది. ఈ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి రిటైర్డ్ అయిన వజ్జా శ్రీనివాసరావు 2010కి ముందు నాడే పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తించి పచ్చదనంపై దృష్టి సారించారు. దానికి ఉపాధ్యాయులు, విద్యార్థులను సమాయత్తం చేశారు. తర్వాత వచ్చిన ఉపాధ్యాయులందరు వజ్జా స్ఫూర్తితో పనిచేస్తున్నారు. పాఠశాలలో ముందుగా ఉపాధ్యాయులు తలో 20 మొక్కలు చొప్పున నాటి వాటిని దత్తత తీసుకున్నారు. వాటి సంరక్షణ బాధ్యతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు చూస్తున్నారు. పెద్దగొల్లగూడెం ప్రస్తుత ప్రధానోపాధ్యాయిని వై కనక దుర్గ భవానీ పాఠశాలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

సంక్షిప్తం

విజేతలకు బహుమతులు

అశ్వారావుపేటరూరల్: తెలంగాణ జాగృతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు అందించారు. కొత్త సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు, యువతులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన చందు మల్లేశ్వరీకి ప్రథమ, చిన్నంశెట్టి పల్లవి ద్వితీయ, పసుపులేటి నాగమణి తృతీయ బహుమతులు పొందారు. వారికి జాగృతి సంఘం నియోజకవర్గం కో కన్వీనర్ చందు వేణుగోపాల్ బహుమతులుగా అందజేశారు.

నేడు శివాలయంలో అన్నదానం

దమ్మపేట: మండల పరిధిలోని ముష్టిబండ శివారులోని వడ్లగూడెం దుర్గామల్లేశ్వరస్వామి గుట్టపైన శివాలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. మంగళవారం పౌర్ణమి కావడంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ప్రతి నెలా పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆలయ కమిటీ ఆనవాయితీగా చేస్తోందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



వీడ్కోలు పలుకుతున్న ప్రెస్‌క్లబ్ బాధ్యులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సీఐగా పదోన్నతి పొందిన ఎం.అబ్బయ్య అశ్వారావుపేట సీఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. సంక్రాంతి సందర్భంగా జూదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సీఐ రవికుమార్‌కు సన్మానం: అశ్వారావుపేట సీఐగా పనిచేస్తూ కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బదిలీ అయిన టి.రవికుమార్ వీడ్కోలు సందర్భంగా అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

ఆలయాల్లో సీఐ దంపతుల పూజలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలోగల శ్రీశ్రీశ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సోమవారం సాయంత్రం అశ్వారావుపేట సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అబ్బయ్య పూజలు చేశారు. సీఐ దంపతులు అమ్మవారిని దర్శించుకోని నైవేద్యాలు సమర్పించారు. అలాగే మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో కూడా పూజలు చేశారు.

వివాహిత మృతి

అశ్వారావుపేటరూరల్: కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న ఓ వివాహిత సోమవారం మృతి చెందింది. ఎస్సై అబ్బయ్య తెలిపిన వివరాలు.. దొంతికుంటకు చెందిన ముళ్లగిరి సుభద్ర (23) గడిచిన ఏడాది డిసెంబర్ 23న ఇంటి వద్ద చలి మంట వద్ద కుర్చున సమయంలో ప్రమాదవసాత్తు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడింది. ఆమెను కుటుంబ సభ్యులు భద్రాచలం, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందింది.



భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీ మురుగు కాల్వలు లేకపోవడంతో ఇళ్లలో వాడిన నీరు రోడ్డు పక్కన నిలుస్తోంది. అందులో చెత్త చేరి దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగి స్థానికులు వ్యాధుల భారినపడుతున్నారు. పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి కాల్వలు నిర్మించాలని, దోమల నివారణకు వీధుల్లో ఫాగింగ్ చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పంపిన వారు: అన్నం శ్రీనివాసరావు, సుందరయ్య నగర్ కాలనీ

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167



భద్రాచలం చర్చిలో ప్రార్థనలు..



భద్రాచలంఅర్బన్: శివాలయంలో భక్తుల పూజలు..

'నూతన' సందడి

- ఆలయాల్లో పూజలు
- అలరించిన రంగవల్లులు
- శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజలు

నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. యువత పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు ఇళ్ల లోగిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్ది గత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాది 2018కి స్వాగతం పలికారు. ఆదివారం అర్థరాత్రి 12 గంటలు దాటిన తరువాత హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొట్టారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిత్రులు, బంధువులతో పాటు దూరప్రాంతాల్లో ఉన్న వారికి నేరుగా, సెల్‌ఫోన్ ద్వారా అభినందించుకున్నారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఆలయాలు, చర్చిలలో పూజలు, ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. చిన్నారులు బాణసంచా కాల్చుతూ సందడి చేయగా వసతి గృహాల్లో విద్యార్థులు ఆటా పాటలతో జోష్‌గా గడిపారు. ఈసందర్భంగా పట్టణంలోని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. - భద్రాచలం/భద్రాచలంటౌన్, అర్బన్/చర్ల/పర్ణశాల



భద్రాచలంఅర్బన్: బాణసంచా కాలుస్తున్న పిల్లలు



పర్ణశాల: లక్ష్మీనగరం చర్చిలో కేక్‌కట్ చేస్తున్న పాస్టర్

న్యూస్‌బాక్స్

రోటరీక్లబ్ నూతన సంబురాలు..



వేడుకలో పాల్గొన్న మహిళలు

భద్రాచలం: పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో రోటరీక్లబ్ వారు ఏర్పాటు చేసిన న్యూయర్ వేడుకల్లో రోటరీ కుటుంబాల వారు పాల్గొని ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు బూసి రెడ్డి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ఎస్‌కె అజీమ్ ప్రోగ్రామ్ కన్వీనర్‌గా వ్యవహించారు.

కలెక్టర్ రాజీవ్‌కు డీడీ శుభాకాంక్షలు..



కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న డీడీ

భద్రాచలం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు గిరిజన సంక్షేమశాఖ సంచాలకులు సీహెచ్ రామ్మూర్తి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన తమ శాఖ అధికారులతో కొత్తగూడెం వెళ్లి కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల విజయవంతానికి అధికారులు, సిబ్బందితో కలిసి పనిచేస్తామని అన్నారు.

సాయిబాబా ఆలయంలో వేడుకలు..

భద్రాచలంఅర్బన్: స్థానిక జూనియర్ కళాశాల సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మాగంటి సూర్యం సోమవారం తెలిపారు. స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో స్థానిక న్యాయవాది కోడాల శ్రీనివాసన్ దంపతులు బాబా వారి బంగారు కిరీటంకు రూ.10,000 విరాళం, షిర్డీ నుంచి తెచ్చిన బాబా చిత్రాలతో కూడిన ఫోటో ఆల్బమ్‌ను బహుకరించినట్లు తెలిపారు. విరాళం అందించిన న్యాయవాది దంపతులను శాలువతో సత్కరించినట్లు మాగంటి చెప్పారు. అనంతరం ఉంగరాల వెంకటరావు దంపతులు అందించిన ఆర్థిక సాయంతో భక్తులకు అన్నదాన నిర్వహించినట్లు పేర్కొన్నారు.



విరాళం అందిస్తున్న దాతలు

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను అధ్యక్షుడు ఎం.రమాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యరంగా, ఉపాధ్యాయుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక వైకరిని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రాజు, భద్రాచల, దుమ్ముగూడెం మండలాధ్యక్షులు వైవీ రమణ, బి.కాంతారావు, ఉపాధ్యాక్షులు వి.నాగభూషణం, అశ్వాపురం మండల కార్యదర్శి పి.కృష్ణయ్య, సభ్యులు ముత్తయ్య, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

పర్ణశాలలో భక్తుల సందడి

పర్ణశాల: ప్రముఖ పుణ్యక్షేత్రమై పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి భక్తులు సోమవారం అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వరుస సెలవులు రావడంతో భక్తులు, సందర్శకులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆలయంతో పాటు సీతమ్మవారి కుటీరం, నారచీరెల ప్రాంతాల్లో సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకుల గోదావరిలో బోట్ షికార్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ

పర్ణశాల: మండలంలోని నర్సాపురం గ్రామంలో సుదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవన నిర్మాణ దాత సూదిరెడ్డి రామకృష్ణా రెడ్డి కుమార్తె శ్రేయారెడ్డి సోమవారం విద్యార్థులుకు పాదరక్షలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఆర్డీఓ శివనారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న కృషిని కొనియాడారు. సూదిరెడ్డి రామకృష్ణా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, సాత్విక్, విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మన భద్రాచలం
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
హలో
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
2 కంట్రీస్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

ముమ్మరంగా వరినాట్లు

✦ కూలీలతో సందడిగా మారిన వ్యవసాయ క్షేత్రాలు ✦

వర్ధ: మండలంలో వివిధ గ్రామాలలో రబీ నాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. ముందస్తుగా వరినార్లు పోసిన రైతులు విద్యుత్ మోటార్లు, చెరువుల కింద సాగుకు సన్నద్ధమయ్యారు. మండలంలో జీపీపల్లి, వీరాపురం, కొత్తపల్లి, లింగాపురం, గొమ్ముగూడెం, లింగాల, జెట్టిగూడెం, పెద్ది పల్లిర్ కొత్తగూడెం, సత్యనారాయణపురం, చినమిడిసిలేరు, ఆంజనేయపురం, కొత్తూరు తదితర గ్రామాలలో రైతులు నాట్ల పనులు బిజీగా కొనసాగిస్తున్నారు. ఆయా గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాల్లో కూలీలు, రైతులతో సందడి నెలకొంది.



నాట్ల పనుల్లో బిజీగా ఉన్న రైతులు, కూలీలు

కానిస్టేబుల్‌పై చర్యతీసుకోవాలి

భద్రాచలంటౌన్: దురుసుగా ప్రవర్తించిన పోలీసు కానిస్టేబుల్‌పై చర్య తీసుకోవాలని పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన వల్లభనేని భవాని అనే వివాహిత తెలిపింది. సోమవారం స్థానిక టీఎస్ టూరిజం హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె భర్త రామ కృష్ణతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పేందుకు సాయిబాబా గుడి ప్రాంతంలో ఉంటున్న తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇంటి ముందు నిలుచున్న ఉన్న భర్త రామకృష్ణను కానిస్టే బుల్ గోపాలకృష్ణ వచ్చి ఎస్‌ఐ రమ్మంటున్నాడని పిలవగా ఉదయం వస్తానని తెలపడంతో ఆగ్ర హించిన కానిస్టేబుల్ అకారణంగా బూతులు తిడుతూ తన భర్త చొక్కా పట్టుకుని ఈడ్చు కుంటూ, కొడుతూ తీసుకు వెళ్లాడని ఆమె ఆరోపిం చింది. అడ్డు వచ్చిన తనను తోసివేయడంతో చేతిలో ఉన్న 5నెలల పసికందుతో సహ కిందపడి పోయి స్పృహ కోల్పోయానని తెలిపింది. అనం తరం తల్లిదండ్రులు వచ్చి స్థానిక ఆస్పత్రిలో వైద్యంచికిత్సలు చేయించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై ఎస్‌ఐ కరుణాక ర్‌ను వివరణ కోరగా విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై చేయి చేసుకోవడంతో రామకృష్ణను స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.

ఉత్సాహంగా నూతన వేడుకలు..



చర్లలోని సీఎస్‌ఐ చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్

చర్ల: మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు, చర్చిలోల పూజలు, ప్రార్థనలు చేశారు. పాస్టర్లు నూతన సంవత్సర ప్రాముఖ్యతను వివరించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మర్లపాటి రేణుక



శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకురాళ్లు

భద్రాచలంటౌన్: ప్రభుత్వాలు మహిళ లకు ఇచ్చిన హామీ లను అమలు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మర్ల పాటి రేణుక అన్నారు. సోమవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు శుభా కాంక్షలు తెలియజేస్తూ గ్రీటిగ్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించి 2018లో మహిళలకు మహిళా బిల్లు బహుమతిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లీలావతి, దంగేటి సీతాలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు ఉస్లేల జ్యోతి, ఎస్‌కె చోటమ్మ, గుమ్మడి స్వరూప, సత్యవతి, లక్ష్మీకాంత, సీత, రమణ, సీతమ్మ, అన్నపూర్ణ, రాధ తది తరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ ఆశయాలను సాధించాలి

భద్రాచలంటౌన్: పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన మహాలక్ష్మీ ఆశయాలను సాధించడానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సోమవారం రాజు పేటలో జరిగిన గడ్డం మహాలక్ష్మీ ప్రథమ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో పార్టీ పట్టణ కార్యదర్శి బి.వెంకటరెడ్డి, నాయకులు ఎంబీ నర్సారెడ్డి, బండారు శరత్‌బా బు, జ్యోతి, సీతాలక్ష్మి, కొండలరావు, గంగ, యూనీస్, గడ్డం స్వామి, శ్రీనివాసరావు, ఐవీ, మాధవరావు, ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు, స్వరూప, బి.ధర్మారావు, సుధాకర్ పాల్గొన్నారు.

'చాకలి' ఎస్సీ సాధన సమితి మహాసభను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్: హైదరాబాద్‌లో 7వ తేదీ చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించ నున్న మహాసభను జయప్రదం చేయాలని దమ్మక సహకార సంఘం అధ్యక్షురాలు రాజమండి దుర్గ, ఐలమ్మ రజక సహకార సంఘం కార్యదర్శి గుమ్మడి పద్మలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గోదావరి కరకట్ట సమీపంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రజకుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అత్తిలి ఆదినారాయణ, వెదుళ్ల శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ రాజమండ్రి సన్యాసిరావు, సీనియర్ రజక నాయకులు గుమ్మడి రామచంద్రరావు, కప్పిలి ఎల్లయ్య, మంగతాయారు పాల్గొన్నారు.

వితంతువులకు చీరలు పంపిణీ

భద్రాచలంటౌన్: నూతన సంవత్సరం సందర్భంగా ఆనంద్‌పాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం వితంతు వులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆనంద్‌పాల్ మాట్లాడారు. వితంతువులకు ఆర్థిక స్వాలంబన కలి గించాలనే ఉద్దేశ్యంతో చేతి వృత్తులు, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకునే విధంగా ట్రస్ట్ ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వితం తువులకు చీరెలు పంపిణీ చేశారు. రాధమ్మ, హైమా వతి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

రాజుపేటలో 'ప్రజా సాంస్కృతిక మేళా'

భద్రాచలంటౌన్: సోమవారం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టీమాస్ ఫోరం పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో 'ప్రజా సాంస్కృతిక మేళా' కార్యక్రమాన్ని రాజుపే టలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ గడ్డం స్వామి మాట్లాడారు. ప్రజా కళలను కాపాడావల సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం కళాకా రులు నిర్వహించిన పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి నాయకులు సీతాలక్ష్మి, మాధవరావు, వినోద్, ఐద్వా నాయకురాళ్లు లీలావతి, జ్యోతి, కేవీపీఎస్ నాయకులు కృష్ణార్జునరావు, అన్వేష్, దళిత సంఘం నాయకులు గడ్డం సుధాకర్, సీఐ టీయూ నాయకులు బీవీ రెడ్డి, వైవీ రామారావు, ఎంబీ నర్సారెడ్డి, గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ, వార్డు సభ్యులు బండారు శరత్‌బాబు పాల్గొన్నారు.

నడికూడి గ్రామంలో మద్యం నిషేధం

తీర్మానించిన గ్రామ కమిటీ

వర్ధశాల: మండలంలోని నడికూడి గ్రామస్తులు కమిటీ ఏర్పాటు చేసుకోని గ్రామంలో మద్యం అమ్మవద్దని తీర్మానించారు. సోమవారం గ్రామస్తులంతా ఒక చోట సభ ఏర్పాటు చేసి మద్యం నిషేదించాలని నిర్ణయం తీసుకు న్నారు. గ్రామంలో ఉన్న 8 బెల్టు షాపు తీసివేయాలని యజమానులకు తెలిపారు. మద్యం అమ్మితే రూ.20 వేలు జరిమాన విధించనున్నట్లు తీర్మానించుకున్నారు. తిరిగి అమ్మకాలు సాగిసే వారిని గ్రామ బహిష్కరించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. అనంతరం గ్రామంలోని పెద్దలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాక వెంకటేశ్వర్లు, అపక లక్ష్మయ్య, కొమరం భద్రయ్య, అపక రాముడు, జగిడి లక్ష్మీ, తుష్టి భద్రమ్మ, కొమరం నాగయ్య, అపక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'బ్రెష్' వికలాంగుల పాఠశాలకు వితరణ

భద్రాచలంటౌన్: నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక బ్రెష్ వికలాంగుల పాఠశాల విద్యార్థులకు పట్టణా నికి చెందిన తాళ్లపూడి రాము, పాకాల దుర్గాప్రసాద్‌లు సోమవారం దుస్తులు, 5 క్వింటాల బియ్యం వితరణగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో దాతలు మాట్లాడారు. ప్రతి ఏడాది నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా బియ్యం, వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి హాజరైన స్థానికులు పాకాల దుర్గాప్రసాద్ రూ.25వేలు, రిటైర్డ్ ఈఈ (ఆర్‌అండ్‌బీ), ఎ.రామకృష్ణ రూ.5వేలు, గట్టు వెంకటాచారి (జీయర్ మఠం), రూ.5వేలు, నామా నర్సింహ (ఆర్టీసీ డీఎం), రూ.5వేలు, టీవీ చంద్రశేఖర్ రూ.10వేల ఒక్క రూపాయి, జలగం చంద్రశేఖర్ 2 క్వింటాళ్ల బియ్యం, జి.శంకర్‌రావు (భగ వాన్ స్వీట్స్) 20 కుర్చీలు వితరణ ప్రకటించారు. బ్రెష్ నిర్వాహకులు అనిల్‌క్రాంతి దంపతులు దాతలకు కృతజ్ఞ తలు తెలియజేశారు.

గిరిజన సంక్షేమంలో ఉపాధ్యాయ సంఘాలే కీలకం

భద్రాచలం: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థు లకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం అందించే విషయంలో ఉపాధ్యాయ సంఘాలే కీలకమని గిరిజన సంక్షేమ విద్యాశాఖ సంయుక్త సంచాలకులు సీహెచ్ రామ్మూర్తి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడబ్ల్యూటీయూ ఆధ్వర్యంలో ముద్రిం చిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పథ కాలు విజయవంతానికి ఉపాధ్యాయులు, సంఘాలు కృషిచేయాల న్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కారం సర్వేశ్వర రావు, బి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి రాములు, హెచ్‌డబ్ల్యూవో తిరుమల రావు, నాగరాజు, పవన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

భద్రాచలంఅర్బన్: వడ్డెరల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిం చాలని భద్రాచల డివిజన్ వడ్డెర సంఘం అధ్యక్షుడు బండారు నాగేశ్వర రావు అన్నారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెరుల పై ప్రభుత్వం చిన్న చూపుతగదని, అన్నివిధాల ఆదుకోవాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం పురస్కరించుకోని కార్యాలయం వద్ద అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేముల కామేశ్వర రావు, బత్తుల వెంకటేశ్వర్లు, చల్లా శ్రీను, ఉప్పు గౌతమ్, బత్తుల శ్రీను, చంద్ర గిరి శ్రీను, రామా రావు, బండారు వెంకట్రావ్, పల్లపు రమణయ్య, నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలకు శుభాకాంక్షలు

భద్రాచలం: రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రా చలం టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సోమవారం శుభా కాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా పార్టీ శ్రేణులంతా ఖమ్మం నగ రంలో మంత్రి తుమ్మలను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు యశోద నగేష్ పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు. సర్పంచ్ భూక్యా శ్వేత, ఎంపీటీసీ బాణోతు రాముడు, కమల, రత్నం రమకాంత్, రజనీకాంత్, ముంతాజ్, సీతామహాలక్ష్మి , బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.


ధనుర్మాస వ్రత మహోత్సవం

భద్రాచలంఅర్బన్: పట్టణ సీతారామ్ నగర్ కాల నీలోని వెంకటేశ్వర సాయి సేవా సమితి ఆధ్వా ర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధను ర్మాస వ్రత మహోత్సవం ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు అమ్మ వారు హంస వాహనంపై 'సరస్వతీ దేవి' అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



నిరుపయోగంగా విద్యుత్ సబ్ స్టేషన్

- రూ. లక్షల నిధులు వృథా..
- సిబ్బంది కొరత..
- వినియోగదారుల ఇక్కట్లు



నిరుపయోగంగా ఉన్న సబ్ స్టేషన్ (ఇన్‌సెట్‌లో (ఫైల్) ప్రారంభిస్తున్న మంత్రులు

అశ్వాపురం: గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాలలో సిబ్బందిని నియమించకపోవడంతో అవి ఉపయోగంలోకి రాకపోవడంతో కోట్ల రూపాయలతో నిర్మించిన ఉపకేంద్రాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మండల పరిధిలోని మొండికుంటలో రూ. కోటి 50 లక్షలతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిరుపయోగంగా మారింది. సబ్‌స్టేషన్ ప్రారంభించి ఏడాది గడిచినా నేటికి సబ్‌స్టేషన్ నిర్వహణకు ఆపరేటర్లను, సిబ్బందిని నియమించకపోవడంతో సబ్‌స్టేషన్ ఏడాదిగా నిరుపయోగంగా మారింది. మొండికుంట విద్యుత్ ఉపకేంద్రాన్ని గత జనవరి 11వ తేదీన మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అట్టహాసంగా ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సబ్ స్టేషన్ ప్రారంభానికే పరిమితమైంది. సబ్‌స్టేషన్ ప్రారంభిస్తే విద్యుత్ సమస్యలు తీరుతాయనుకున్న పరిసర ప్రాంత ప్రజలు, తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని మొండికుంట, బీజీకొత్తూరు, మల్లెలమడుగు, రామచంద్రాపురం, నెల్లిపాకబంజర రైతులకు ఏడాది నుంచి నిరాశే ఎదురవుతోంది. ఉన్నతాధికారులు స్పందించి నూతన సంవత్సరంలోనైనా విద్యుత్ ఉపకేంద్రంలో సిబ్బందిని నియమించి సబ్‌స్టేషన్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు, రైతులు, వినియోగదారులు కోరుతున్నారు.

– సిబ్బంది కొరతతో..

మండలంలో విద్యుత్ శాఖలో సిబ్బంది కొరతతో రైతులు, విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రం తర్వాత ప్రాధాన్యత కలిగిన తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని మొండికుంట ఫీడర్‌లో లైన్‌మెన్, ఏఎల్ఎం, జేఎల్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొండికుంట లైన్‌మెన్ సత్యనారాయణ ఉద్యోగోన్నతిపై సారపాక ఎల్ఐగా, జేఎల్ఎం రత్నకుమార్ అశ్వాపురం ఏఎల్ఎంగా, మల్లెలమడుగు లైన్‌మెన్ సాంబశివరావు సాంబాయిగూడెం ఏఎల్ఎంగా ఉద్యోగోన్నతులపై వెళ్లగా వారి స్థానాలలో ఎవరిని నియమించలేదు. మొండికుంట ఎల్ఐ ప్రసాద్ ఒక్కడే విధులు నిర్వర్తిస్తుండటంతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తీవ్ర జాప్యం కలుగుతోంది. త్ సరఫరా అమలులో అవాంతరాలు ఏర్పడే అవకాశం ఉంది.

సబ్ స్టేషన్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి..



సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి ఏడాది గడిచినా ఆపరేటర్లను నియమించకపోవడంతో రూ.కోటి 50 లక్షలతో నిర్మించిన సబ్‌స్టేషన్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వం సబ్‌స్టేషన్లను ప్రారంభించి సిబ్బందిని నియమించి సబ్ స్టేషన్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి.
– ముస్కు శ్రీనివాసరెడ్డి, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు

ఆపరేటర్లను నియమించకపోవడంతో..



మొండికుంట సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్లను నియమించకపోవడంతో సబ్‌స్టేషన్ ఏడాదిగా ఉపయోగంలోకి రాలేదు. ప్రభుత్వం ఆపరేటర్లను నియమించగానే సబ్‌స్టేషన్ ఉపయోగంలోకి తీసుకొస్తాం. వినియోగదారులు, రైతులకు ఇబ్బంది లేకుండా ఉన్న సిబ్బందితో తగు చర్యలు తీసుకుంటాం.
– జి.వేణుగోపాల్, ఏఈ ట్రాన్స్‌కో, అశ్వాపురం.

న్యూస్‌బాక్స్

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మణుగూరుటౌన్: మండల పరిధిలోని చిక్కుడుగుంటలో పొనగంటి చుక్కమ్మ ఇళ్లు పూర్తిగా దగ్ధమైంది. సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాన్ని సందర్శించి టీఆర్ఎస్ తరపున రూ. 6వేల నగదును వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్యం బాబు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా

మణుగూరుటౌన్: మండల పరిధిలోని సమితి సింగారం పంచాయతీ బావి కూనవరంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాల వారు కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం బావి కూనవరంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోశం నర్సింహారావు, సమితి సింగారం అధ్యక్షుడు రామిరెడ్డి, వెంకటరాజు, రమణ, ఎంపీటీసీ సుజాత, అభిరామ్, రామారావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణి చంద్రకళకు సన్మానం

అశ్వాపురం: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఐదు బంగారు పతకాలు సాధించిన మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిణి, తెలుగు మహిళ అధ్యక్షురాలు మోర్తినేని చంద్రకళను సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో టీడీపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. చంద్రకళ అయిదు బంగారు పతకాలు సాధించటంపై నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోలేటి భవానిశంకర్, అశ్వాపురం సర్పంచ్ బాణోత్ శారద, నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా నివాసాలు ఉండేవారు ఖాళీ చేయాలి

జీఎం సీహెచ్ నర్సింహారావు

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కూనవరం, పీవీకాలనీల్లో అక్రమంగా నివాసాలు ఉంటున్న సింగరేణి ఏతర కుటుంబాలకు చెందిన వారు వెంటనే ఖాళీ చేయాలని ఏరియా జీఎం సీహెచ్ నర్సింహారావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూనవరం, పీవీ కాలనీల్లోని శిథిలావస్థకు చేరిన క్వార్టర్స్‌ల్లో కొందరు నివాసాలు ఉంటున్నారు. వారు వెంటనే ఖాళీ చేసి సహకరించాలన్నారు. లేనియెడల సింగరేణి యాజమాన్యం తీసుకొనే చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. అక్రమంగా సుమారు 82 కుటుంబాలు ఉంటున్నట్లు గుర్తించడం జరిగిందని వారికి నోటీసులు ఇవ్వడంతో పాటు విద్యుత్, తాగునీటి సరఫరా నిలిపివేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ కొందరు ఇంకా వాటిలోనే ఉంటున్నారు. అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియని స్థితిలో ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా అక్రమంగా నివాసాలు ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి సహకరించాలని తెలిపారు. లేని పక్షంలో తాము స్వయంగా తనిఖీలు చేసి ఖాళీ చేయిస్తామని హెచ్చరించారు.

యేసు కృప అందరికి తోడుగా ఉండాలి

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరురూరల్: యేసు క్రీస్తు కృప అందరికి తోడుగా ఉండాలి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సెంట్ లూక్ చర్చిల్లో జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనా వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత నూతన సంవత్సర కేక్‌లను కట్ చేశారు. గతేడాది కాలమంతా సుఖ సంతోషాలతో ఉండటానికి ప్రభుకృప తోడుగా ఉందన్నారు. ఈ నూతన సంవత్సరంలోను ఆయన కరుణతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్స్, కమిటీ సభ్యులు క్రైస్తవ సహోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


మానసిక ప్రశాంతత పొందాలి



మొమెంటోలు అందజేస్తున్న ఏరియా జీఎం

మణుగూరు: ప్రతీ నెల చివరి ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో పీవీ కాలనీలో అంబేద్కర్ పార్క్‌లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఎంసీహెచ్ నర్సింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరోగ్యానికి ప్రశాంత జీవనం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు రకరకాల ఒత్తిడిలను దూరం చేసుకోవడానికి యోగా, ధ్యానంతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం వారికి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఉమా నర్సింహారావు, ఎస్వోటు జీఎం ఎం సురేష్, పర్సనల్ చేనేజర్ రేవు సీతారాం, ఏజీఎం సివిల్ సుధాకర్, ఏఎస్ఓ కారం వెంకటేశ్వర్లు, సర్వే ఆఫీసర్ నబీ, సెక్యూరిటీ అధికారి నాగేశ్వర్‌రావు, సంక్షేమ అధికారులు శ్రీనివాస్, రమేష్, సేవా సభ్యులు, సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

12



మన పినపాక

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం)

2 కంట్రీస్ : సత్య భాస్కర పిక్చర్ ప్యాలెస్, హలో: శివం(సారపాక) బూర్గంపాడు,

శ్రీమంత్‌రెడ్డి ట్రస్ట్ సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక: శ్రీమంత్‌రెడ్డి ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని పాతరెడ్డిపాలెంలో సోమవారం జరిగిన శ్రీమంత్‌రెడ్డి 2వ వర్ధంతి సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీమంత్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇద్దరు వృద్ధులకు రూ.10వేలు, వికలాంగుడికి ట్రై సైకిల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం 500 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ శ్రీమంత్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమంత్‌రెడ్డి ట్రస్ట్ అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సభ్యుడు సానికొమ్ము వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, సర్పంచ్ వీ.చందర్‌రావు, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



వానర దండు

బూర్గంపాడు: మండలంలో కోతుల గుంపులు పెరిగిపోతున్నాయి. ఇళ్లలోంచి బయటకు రావాలంటేనే కోతులతో ప్రజలు భయపడుతున్నారు. చేతుల్లో ఏమున్నా లాక్కుపోతున్నాయి. ఏవరైనా ప్రతిఘటిస్తే వారిపై దాడికి పాల్పడి కరుస్తున్నాయి. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కోతులను దూర ప్రాంతాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

టీడీపీకి కార్యకర్తలే కొండంత బలం

టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య

అశ్వాపురం: టీడీపీకి కార్యకర్తలే కొండంత బలమని కార్యకర్తలు ఉన్నంత కాలం టీడీపీని ఎవరు ఏమి చేయలేరని టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. స్థానిక వర్తక సంఘం కళ్యాణ మండపంలో టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలను అధికార టీఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు బెదిరింపులు, ప్రలోబాలకు గురిచేస్తున్నాయన్నారు. స్వార్థపరులే పార్టీని వీడుతున్నారని కార్యకర్తలు పార్టీలోనే ఉన్నారన్నారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడిగా తుళ్లూరి ప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి, టీడీపీ నియోజకవర్గ



మాట్లాడుతున్న తుళ్లూరి బ్రహ్మయ్య

ఇన్‌చార్జ్ భవానిశంకర్, టీఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సదర్‌లాల్, బూర్గంపాడు మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీష్, సర్పంచ్‌లు బాణోత్ శారద, ఏనుగు కృష్ణారెడ్డి, పొడియం అనిల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

శాంతి భద్రతలకు కృషి చేస్తా: సీఐ



గుండాల: మండలంలో శాంతి భద్రతల దృష్ట, మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని గుండాల సీఐ తుమ్మ గోపి అన్నారు.రఘునాథపాలెం సీఐ బాధ్యతలు నిర్వర్తించి గుండాల సీఐగా బదిలీపై వచ్చారు. ఇదివరకు గుండాలలో మూడేళ్లగా పనిచేసిన సీఐ రవి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కాగా సోమవారం గుండాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..మండలంలో గుడుంబా, గుట్కా వ్యాపారాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో మండల ప్రజలు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావన్, సిబ్బంది పాల్గొన్నారు.

12న ముగ్గుల పోటీలు

మణుగూరురూరల్: ఈ నెల 12న సంక్రాంతి పండుగ సందర్భంగా మథర్ థేరిస్సా లైన్ యంగ్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ముగ్గుల పోటీ కన్వీనర్లు భుక్యా ప్రతాప్, గుగ్గులోత్ హిరాలాల్ తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శేషగిరి నగర్‌లో నిర్వహించే ఈ పోటీల్లో మండలంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పోటీల్లో పాల్గొనే వారికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్ బహుమతులు అందజేస్తారని తెలిపారు. వివరాలకు 94947 74820, 90103 13259, 90102 05853కు పోన్ చేసి ఎంట్రీలు ఇవ్వాలని తెలిపారు.

నూతనోత్సాహం..

నూతన సంవత్సర వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. యువత అర్ధరాత్రి వరకు ఆటపాటలతో గడిపి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మహిళలు రంగు రంగుల ముగ్గులతో ఇళ్ల ముందు రంగవల్లులు దిద్దారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. యువత పలు చోట్ల కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మణుగూరుటౌన్/మణుగూరురూరల్/బూర్గంపాడు/ఆళ్లపల్లి



పినపాకలో..



మణుగూరుటౌన్: ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ, సీఐలు



మణుగూరురూరల్: కేక్‌కట్ చేస్తున్న తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్



ఆళ్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



బూర్గంపాడు: కేక్‌కట్ చేస్తున్న తహసీల్దార్ తదితరులు



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

నూతనోత్సాహం

- ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు
- కేరింతలు కొట్టిన యువత
- కేక్ కట్‌చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రజాప్రతినిధులు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

ఇల్లెందు: ఇల్లెందులో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ మడత రమా, కో ఆప్షన్ సభ్యులు మడత వెంకట్‌గౌడ్, కౌన్సిలర్‌లు కమల్‌కోరీ, బానోతు రవినాయక్‌లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రకాశరావు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సారంగపాణిలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్‌కె జానీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. చర్చిలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మడత వెంకట్‌గౌడ్ కేక్ కట్ చేశారు. మైనార్టీ గురుకులంలో ప్రిన్సిపాల్ ముద్దసిర్ హుస్సేన్, గాయతీవ్ర పరివార్ యుగ్ నిర్మాన్ సంస్థ జిల్లా కో ఆర్డినేట్ సతీష్‌ఖండేల్‌వాల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. టీపీటీఎఫ్ పట్టణ కార్యాలయంలో క్యాలెండర్‌ను టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌లు పూర్ణచందర్‌రావు ఆవిష్కరించారు.

ఇల్లెందు అర్బన్‌లో...

ఇల్లెందుఅర్బన్: పట్టణం, మండలంలో మహిళలు, యువతులు ఇళ్ల ముందు వివిధ రంగల ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. స్థానిక రవి హాస్పిటల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గం నాయకుడు, డాక్టర్ జి.రవి హనుమంతులపాడులోని అనాథాశ్రమం చిన్నారుల మధ్య వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్.కృష్ణ, పాష, ప్రవీణ్, హిందిసేవాభారతి రాష్ట్ర అధ్యక్షుడు భూక్య రాంబాబు పాల్గొన్నారు.





టేకులపల్లి: ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నేతలు, కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీటీసీ

టేకులపల్లి: మండలంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. సులానగర్ ఆర్‌సీఎం, సీఎస్ఐలతో పాటు వివిధ చర్చిలలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

ఇల్లెందురూరల్: నూతన సంవత్సర సందర్భంగా టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లెందులోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ముద్రగడ వంశీ నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, నాయకులు పెండకట్ల యాకయ్య, అయ్యోరి నాగరాజు, డి.శ్రీహరి, కారు నర్సయ్య, బాలరాజు, కడారి నటరాజ్, రమేశ్ బాబు, గోపాల బాబు, రాజేశ్ పాల్గొన్నారు.



ఇల్లెందు: కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



ఇల్లెందురూరల్: టీడీపీ ఆధ్వర్యంలో..



ఇల్లెందు: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

న్యూస్‌బాక్స్

రైల్వే హమాలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



సురేందర్‌కు వినతిపత్రం అందిస్తున్న రైల్వే హమాలీ వర్కర్లు

టేకులపల్లి: మండలంలోని తడికలపూడి రైల్వే కోల్ యార్డు వద్ద పని చేస్తున్న హమాలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం వర్కర్లు జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌ని కలిసి మెమోరాండం అందజేశారు. గతంలో నలబై మంది ఉండే వారని, ప్రస్తుతం రెట్టింపు హమాలీలు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక్క వ్యాగన్‌కు పని చేస్తే రూ.8 వేలు మాత్రమే ఇస్తున్నారని, రూ.16 వేలు పెంచాలని వారు కోరారు. హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని జెడ్పీటీసీ హామీ ఇచ్చారు.

క్రీడలు స్నేహానికి ప్రతీక: సీఐ సారంగపాణి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ సారంగపాణి

ఇల్లెందు: క్రీడల ద్వారా యువతకు శారీరక, మానసిక వికాసం లభిస్తుందని ఇల్లెందు సీఐ ఎస్ సారంగపాణి అన్నారు. సోమవారం మండలంలోని బొజ్జాయిగూడెం యంగ్‌తరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యం ఉన్నా వెలుగులోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం కరువైన క్రమంలో యువకులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి 13 ఏళ్లుగా యూత్ ఏర్పాటు చేసుకొని క్రీడాపోటీలు నిర్వహించుకోవటం అభినందనీయమన్నారు.

అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. మూడో తేదీ వరకు జరిగే పోటీల్లో ఇల్లెందు, టేకులపల్లి, కారేపల్లి, ఆళ్ళపల్లి, బయ్యారం, ఖమ్మం గుండాల మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.6,016, రూ.4,016, రూ.3,016, నాలుగో విజేతకు 1,016లు అందజేయనున్నారు. కార్యక్రమంలో సోలం లక్ష్మయ్య, వెంకన్న, కృష్ణ, కళావతి, చంద్రకళ, తిరుపతమ్మ, కొర్స కోటయ్య, మాధవ్, వీరారెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగం ఏమైంది?

- విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

టేకులపల్లి: ఎన్నికలకు ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య వేదిక ఉద్యోగాల సాధన సమితి రాష్ట్ర, జిల్లా నాయకులు సీఎం కేసీఆర్‌ని ప్రశ్నించారు. నిరుద్యోగాన్ని రూపుమాపాలని, ఉద్యోగాల సాధన కోసం 17 సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 27న హైదరాబాద్‌లో ప్రారంభమైన ఉద్యోగాల సాధన పోరాట బస్సు యాత్ర సోమవారం టేకులపల్లికి చేరింది. బోడు క్రాస్ రోడ్డు సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో యాత్ర పూర్తి చేసుకున్నామని మంగళవారం వరంగల్‌లో ముగింపు సభ ఉంటుందన్నారు.

కార్యక్రమంలో భరత్, సుధాకర్, కోట రమేష్, రాము, విప్లవ్‌కుమార్, భాను ప్రసాద్, హరికృష్ణ, పృథ్వీ, మోకాళ్ల శ్రీను, రేపాకుల శ్రీనివాస్, మెంతెన సంజీవరావు, గణితి, ప్రభాకర్, లిక్కి బాలరాజు, కృష్ణార్జున్, కిషోర్, వినీషా తదితరులు, పాల్గొన్నారు.



ఇల్లెందుఅర్బన్: మాట్లాడుతున్న విజయ్

ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి

ఇల్లెందుఅర్బన్: ఎన్నికల ముందు ఇంటికొక ఉద్యోగం ఇస్తానని హామీఇచ్చిన సీఎం కేసీఆర్ ప్రభుత్వ రంగంలోని ఉద్యోగ ఖాళీలతో శ్వేతపత్రాన్ని వెంటనే విడుదల చేయాలని పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర సోమవారం ఇల్లెందుకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు.

ఉత్తర్వుల పత్రాలు అందజేత

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియా 21 ఇన్‌క్లైన్ భూగర్భ గని ఉపరితలంలో 2018 నాటికి 8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్‌ఎల్‌పీ (సర్వీసు లింకుడు ప్రమోషన్) ఉత్తర్వుల పత్రాలను సోమవారం ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, ఎస్వోటూ జీఎం మల్లెల సబ్బారావు చేతులమీదుగా అందజేశారు. అనంతరం గనిలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో వారు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో ఏజెంటు బొల్లం వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, గని మేనేజర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



ఉత్తర్వుల పత్రాన్ని అందజేస్తున్న జీఎంలు



వెండితెర



తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

సీపీఎం మహాసభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రేపాకుల శ్రీనివాస్

టేకులపల్లి: సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈమేరకు మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 2, 3, 4 తేదీలలో కూనవరం రోడ్డు, అమరజీవి పర్సా సత్యనారాయణనగర్ (భద్రాచలంలోని అన్నపూర్ణ ఫంక్షన్‌హాల్)లో సభలు జరుగుతాయని తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకట్, పోతినేని సుదర్శన్‌రావు తదితరులు మహాసభలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు కడుదుల వీరన్న, మీసాల రాములు పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాంబాబునాయక్

ఇల్లెందుఅర్బన్: ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కొన్ని రోజులుగా చలితో వణికిపోతున్న పలువురు యాచకులకు సోమవారం స్థానిక రైటర్‌బస్తీకి చెందిన హిందీసేవాభారతి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు భూక్య రాంబాబు నాయక్ ఉచితంగా దుప్పట్లు పంపిణీచేశారు. అనంతరం వారికి అన్నదానం చేశారు. వృద్ధ యాచకులను ఆదుకునేందుకు సేవా సంస్థలు ముందుకు రావాలని రాంబాబు కోరారు.

ఆదమరిస్తే అంతే సంగతులు..

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు–మహబూబాబాద్ ప్రధాన రహదారి మధ్యలో ఇటీవల తాగునీటి వాల్వ్ మరమ్మతుల కోసం మున్సిపల్ సిబ్బంది గుంతను తవ్వారు. దీన్ని పూడ్చడం మరిచారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వాహనదారులకు దూరం నుంచి ఈ గుంత కనిపించడంలేదు. ఆదమరిచి నడిపితే ఆసుపత్రి పాలు కాకతప్పదు. వెంటనే అధికారులు గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రమాదభరితంగా ఉన్న గుంత

దోపిడీకి గురవుతున్న ఆదివాసీలు

- విలేకరుల సమావేశంలో నాయకులు

ఇల్లెందు: నలభై ఏళ్లుగా ఆదివాసీల సంస్కృతి, విద్య, ఉపాధి, ఉద్యోగాలు, భూమి అన్ని రంగాలను దోచుకున్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించాలని ఏటీఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కబ్బాకుల రవి, జిల్లా అధ్యక్షుడు కుర్సం అంజయ్య, తుడుందెబ్బ ఖమ్మం జిల్లా తాటి రామారావు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంకిగి కృష్ణ, ఏటీఎఫ్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పొడుగు రమాదేవిలు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీలను లంబాడీలు అన్ని రంగాల్లో దోపిడీ చేశారన్నారు. ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలు ఎస్టీలు కాదన్నారు. జీఓ నంబర్ 149 ప్రకారం విద్యలో అవకాశం కల్పించారని, దీనిని ఆసరా చేసుకుని నూటికి 80 శాతం దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

ఎస్టీ జాబితాలో కలపాలంటే అసెంబ్లీ, పార్లమెంటులో ఆమోదం పొందాలని సూచించారు. తమ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు 144 సెక్షన్ విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈ నెల 4న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల వరకు ర్యాలీలు, వినతి పత్రాలు అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏటీఎఫ్, తుడుందెబ్బ, ఏఎస్‌యూ, ఏటీఎఫ్ మహిళా సంఘం నేతలు చాపల రమేష్‌బాబు, కుంజ కృష్ణ, మోహన్‌రావు, పూనెం బాలరాజు, పాయం రమేష్, ఆదిలక్ష్మి, ఈసాల రాంబాబు, పూనెం ప్రసాద్, వజ్జ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏటీఎఫ్ నేతలు

సమస్యలు సత్వరమే పరిష్కారం

ఇల్లెందుఅర్బన్: ప్రతి నెల యాజమాన్యం నిర్వహించనున్న డయల్ యువర్ జీఎం కార్యక్రమంతో కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం డయల్ యువర్ జీఎం కార్యక్రమాన్ని నిర్వహించింది. జీఎం దృష్టికి పలు సమస్యలు వచ్చాయి. క్వార్టర్ మంజూరు చేయాలని, ఇంక్రిమెంట్ కోత ఎత్తివేయాలని, జేకేఓసీ రహదారిలో స్పీడ్‌బ్రేకర్‌లు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను కార్మికులు జీఎం దృష్టికి తీసుకొచ్చారు. జీఎం మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, సీహెచ్ లక్ష్మీనారాయణ, నేరేళ్ల, రామకృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు. ఇల్లెందు ఏరియాలో డిసెంబర్ నెలలో 113 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 రేక్‌ల బొగ్గు రవాణా చేసి సింగరేణిలో రికార్డు సృష్టించినట్లు చెప్పారు.



ఫోన్ ద్వారా సమస్యలు వింటున్న జీఎం

‘దుమ్ము, ధూళితో ప్రాణాలు పోతున్నాయి’

టేకులపల్లి: మండలంలోని తడికలపూడి రైల్వే స్టేషన్ వద్ద కోల్ డంపింగ్ యార్డు, రవాణా కారణంగా పరిసర గ్రామాల్లో నివసిస్తున్న తామంతా దుమ్ము, ధూళి కారణంగా రోగాల భారిన పడి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధితులు సురేష్, వీరన్న, బాలాజీ, ఈరు, రవి, శివ, భద్రి, హరి, రమేష్, కృష్ణ, మంగీలాల్, రాంబాబు ఇల్లెందు ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశారు. రైల్వే స్టేషన్‌లో బొగ్గు డంపింగ్, లోడింగ్, రవాణా వల్ల సమీపంలోని తావ్ర్యాతండా, ఈర్యాతండా గ్రామస్తులు అస్వస్థతలకు గురవుతున్నామని వాపోయారు. ఇప్పటి వరకు నెలకు ఐదారు వ్యాగన్ల బొగ్గు మాత్రమే రవాణా జరుగుతుండేది. అనేక మంది అనేక జబ్బులతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి దుమ్ము, ధూళి కారణంగా ప్రాణాలకు ఎలాంటి హానీ ఉండకుండా రెండు గ్రామాల ప్రజలకు సురక్షితమైన ప్రదేశంలో నివాసాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆదివాసీ మహిళ పూనెం సరిత ప్రతిభ

ఇల్లెందు: దూర విద్యలో చదివి గురుకులంలో ఉపాధ్యాయ ఉద్యోగాన్ని పొందిన ఆదివాసీ మహిళ పూనెం సరితను ఏటీఎఫ్ సంఘం నేతలు సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరితను, ఆమె భర్త కృష్ణను అభినందించారు. కార్యక్రమంలో కబ్బాకుల రవి, కుర్సం అంజయ్య, తాటి రామారావు, మంకిగి కృష్ణ, ఏటీఎఫ్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పొడుగు రమాదేవి, చాపల రమేష్‌బాబు, కుంజ కృష్ణ, మోహన్‌రావు, పూనెం బాలరాజు, పాయం రమేష్, ఆదిలక్ష్మి, ఈసాల రాంబాబు, పూనెం ప్రసాద్, వజ్జ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సరితను సన్మానిస్తున్న ఏటీఎఫ్ నేతలు

నేడు మెగా వైద్యశిబిరం

ఇల్లెందురూరల్: ఐటీడీఏ ఆధ్వర్యంలో మండలంలోని పోలారం గ్రామంలో మంగళవారం మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కొమరారం పీహెచ్‌సీ వైద్యురాలు జాస్పర్ జామస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు వసున్నట్లు ఆమె తెలిపారు. కొమరారం పీహెచ్‌సీ పరిసర ప్రాంత ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

టేకులపల్లి: పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో కోయగూడెం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు సోమవారం సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.మోతీలాల్, బి.ఎం.వి.నిర్మల, మండల, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్‌రావు, కె.ప్రసాద్, టి.రవీందర్, బి.హీరాలాల్ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి బియ్యం వితరణ

ఇల్లెందురూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇల్లెందు జేకే ఓసీ కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమాస్తాల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని హనుమంతులపహడ్ గ్రామంలోని ఆనాథాశ్రమానికి క్వింటా బియ్యం వితరణ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు బియ్యం వితరణ చేస్తున్నామని, అదేవిధంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బియ్యం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో గుమస్తా సంఘం సభ్యులు నక్క డానియల్, ఆళ్ల నాగేశ్వరరావు, జె.వి.సురేశ్, బి.బోడియా, కె.దేవేందర్, ఎండి అమీర్‌పాషా, వేణు, ఆనాథాశ్రమం నిర్వాహకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణనాయక్‌కు ఏఎస్‌ఐగా ఉద్యోగోన్నతి



కృష్ణనాయక్

టేకులపల్లి: 1984 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన భూక్య కృష్ణ నాయక్‌కు ఏఎస్‌ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని పలు మండలాల్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన ఆయన 2012లో ప్రమోషన్‌పై హెడ్ కానిస్టేబుల్‌గా టేకులపల్లి స్టేషన్‌కు వచ్చారు. ఏఎస్‌ఐగా ఉద్యోగోన్నతి పొందిన ఆయన్ని సీఐ దోమల రమేష్, ఎస్‌ఐలు ఒడ్డేపల్లి మురళి, అరుకల అనిల్‌తో పాటు తోటి సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.


ఖమ్మం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, సీపీ


కొత్తగూడెం: వేడుకలో ఎస్పీ రూా, ఏఎస్పీ దత్


కొత్తగూడెం: కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు శుభాకాంక్షలు తెలుపుతూ..

హ్యాపీ డే..

ఆధ్యాత్మికం, ఆనంద డోలికలతో 'నూతన' తొలిరోజుకు శ్రీకారం



కాలం గిర్రున తిరిగి 'కొత్త' పొద్దు పొడిచింది. నూతన ఉత్సాహం నింపింది. రాబోయే భవిష్యత్‌పై ఆశలు రేపింది. ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి అంతటా సందడి చేయగా...తెల్లవారుజాము నుంచి ఆధ్యాత్మిక చింతన కనిపించింది. తొలిరోజును దైవసన్నిధిలో ఎక్కువమంది గడిపారు. సామాన్యుల నుంచీ అధికారులు, ప్రజా ప్రతినిధుల దాకా అంతా..హ్యాపీ న్యూ ఇయర్ అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పకుంటూ ఆనందంగా కనిపించారు. చిన్నారులు, యువత తొలిరోజు కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచి..కేరింత కొట్టారు. కష్ట, నష్టాలు దూరం కావాలని అంతా ఆకాంక్షిస్తూ.. సరికొత్త జీవిత గమనంలోకి తొలి అడుగులు వేశారు.

- ఖమ్మంకల్చరల్

ఖమ్మం: నరసింహాస్వామి ఆలయం వద్ద దర్శనానికి బారులు తీరిన భక్తులు


భద్రాచలం: బాలికల హాస్టల్‌లో సందడి


ఖమ్మం: కేక్ తినిపిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత


ఖమ్మం: నరసింహస్వామి దేవాలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు


కొత్తగూడెం: ఆకాశదీపాన్ని ఎగురవేస్తున్న యువకులు


వైరా: కొత్త సంవత్సరాన్ని సూచిస్తూ ముగ్గు వేస్తున్న మగువలు


కొత్తగూడెం: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


ఖమ్మం: కేక్ కట్ చేస్తూ చిన్నారుల కేరింత

ఉపాధి, ఉద్యోగావకాశాలకు చక్కటి లక్ష్యం

ఎందరికో దారి చూపిన బాస్కెట్‌బాల్ క్రీడ

బాస్కెట్ లాబాల్



ఖమ్మం స్పోర్ట్స్: బాస్కెట్ బాల్ క్రీడ ఎంత ఆసక్తికరంగా ఉంటుందో..అందులో ప్రతిభ చూపిన వారికి, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగిన వారికి అంతే స్థాయిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వరిస్తాయి. బాస్కెట్ బాల్ క్రీడలో ఎదగాలని గోల్ (లక్ష్యంగా) పెట్టుకుని..ఆడితే ఉపాధి తథ్యమని చాటిన వారు జిల్లాలో అనేకమంది ఉన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ఆవకాశాలు అనేకం లభిస్తాయి. ఖమ్మం నుంచి చాలామంది సీనియర్ క్రీడాకారులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు స్పోర్ట్స్ కోటా ద్వారా చేస్తూనే అయా శాఖల తరపున తమ ప్రతిభను మెరుగు పరుచుకుంటున్నారు. ఆ శాఖకు కీర్తి తేచ్చిపెడుతున్నారు. రాష్ట్రంలో సర్వీసెస్, రైల్వేస్, ఎస్‌బీఐ, పోలీస్, ఎక్సైజ్, టీఎస్‌ఆర్టీసీ, టెలికం తదితర సంస్థలు క్రీడల్లో అత్యుత్తమ నైపుణ్యం ప్రదర్శించిన వారిని నేరుగా తమ శాఖలో ఉద్యోగ ఆవకాశం కల్పిస్తున్నాయి. ఆ శాఖ జట్టు తరపున ఆడిస్తున్నాయి. ప్రధానంగా ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్, పీజీ, డిగ్రీ సీట్లను స్పోర్ట్స్ కోటాలో విద్యార్థులు నేటికీ పొందుతుండడం విశేషం.

ఆడారు..నౌకరీ కొట్టారు..

బాస్కెట్‌బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభ చాటుకుని..స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు పొందిన వారు వివిధ శాఖల్లో ఉన్నారు. నేటికీ బాస్కెట్‌బాల్‌ను ఆదరిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సీనియర్ క్రీడాకారులు ఎస్.రాజేంద్రప్రసాద్(రైల్వే ఏఎస్పీ), జె. విజయసారథి(పోలీస్ ఏసీపీ), ఎం.ప్రతాప్‌రెడ్డి (ఎక్సైజ్ సూపరింటెండెంట్), కె.రాజశేఖర్(రాము)(పోలీస్ సీఐ) ఎస్.గిరి ప్రసాద్(పోలీస్ సీఐ), కె.రమేష్(సింగరేణి సూపరింటెండెంట్), ఎంవీ.రమణయాదవ్ (పంచాయతీరాజ్), సుజిత్ కోర్ (సర్వీసెస్), పీవీ.రమణ(పీఈటీ), కె.కృష్ణమూర్తి(పీఈటీ), కె.సైదులు (డీఎస్ఎబాస్కెట్‌బాల్)ఉన్నారు. ఇంకా జాతీయస్థాయిలో రాణిస్తున్న ఎం.భరత్‌చంద్ర(ఎంపీఈడీ), ఎం.చంద్రకాంత్(డిగ్రీ) ఇద్దరూ అన్నదమ్ములే కాకుండా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగావకాశాలు పొందేందుకు కృషి చేస్తున్నారు. సీనియర్ మహిళా క్రీడాకారిణుల్లో కె.సునీలా ఉన్నారు.


జె.విజయసారథి


ఎం.ప్రతాప్‌రెడ్డి


కె.రాజశేఖర్‌రాజు



ఎస్. రాజేంద్రప్రసాద్



ఎస్.గిరిప్రసాద్


పీవీ.రమణ


సజిత్‌కోరి


ఎంవీ.రమణ


డీవై.చౌదరి


కె.శ్రీనివాస్‌రాజు

నేటినుంచి రాష్ట్ర సీనియర్ బాస్కెట్‌బాల్ టోర్నీ

ఖమ్మంలోని పెవిలియన్‌గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ టోర్నీ జరగనుంది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో మ్యాచ్‌లు కొనసాగనున్నాయి. పెవిలియన్ గ్రౌండ్‌లోని బాస్కెట్‌బాల్ కోర్టు ప్రాంగణానికి సీనియర్ బాస్కెట్‌బాల్ కోచ్, డిప్యూటీ డైరెక్టర్ జుజ్జూరు సారయ్య ప్రాగణంగా నామకరణం చేశారు. రైల్వేస్, ఎస్‌బీఐ, ఆర్టీసీ సంస్థల ప్రముఖ క్రీడాకాకారులు తలపడనున్నారు. అవసరమైన పనులన్నీ పూర్తి చేశామని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవీ.రమణయాదవ్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ హాజరుకానున్నారు.


గ్రౌండ్‌లో పనుల పరిశీలన

ఇదీ పోటీల చరిత్ర..

కొత్తగూడెంలో తొలి సబ్‌జూనియర్ జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు జరిగాయి. 1983లో కొత్తగూడెంలో సీనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు, 1992లో జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలు, 2006 సీనియర్ రాష్ట్రస్థాయి పోటీలు కొత్తగూడెంలో, 2008లో ఖమ్మంలో రాష్ట్రస్థాయి పోటీలు, 20011 ఖమ్మం సబ్‌జూనియర్, 2014ఖమ్మంలో యూత్ బాస్కెట్‌బాల్ పోటీలు జరిగాయి.